# క్రైమ్ మిర్రర్®

Voice of Anti Corruption

హైదరాబాద్
1-5-2026
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:16
సంచిక: 41

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


## ఆదిలోనే కవితకు షాక్!



- పార్టీ ఆవిర్భావ సభలో తెలంగాణ రాష్ట్ర సేనగా ప్రకటన
- ఎన్నికల సంఘం ఉత్తర్వుల్లో మాత్రం రక్షణ సేనగా
- గులాబీ పార్టీ అభ్యంతరాలతోనే?
- వివరణ ఇవ్వని కవిత

2లో

## విహెచ్ కు పదవి!

- బీసీ సంక్షేమ, అభివృద్ధి ప్రభుత్వ సలహాదారుగా..
- క్యాబినెట్ ర్యాంకింగ్ తో పదవిని కట్టబెట్టిన రేవంత్
- హనుమంతరావు ఈసారైనా సంతృప్తి చెందుతారా?

క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో: కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకుడిగా ఉన్నారు విహెచ్ హనుమంతరావు. కాంగ్రెస్ పార్టీ గెలుపు ఓటములతో సంబంధం లేకుండా ఆయనకు నిత్యం ఏదో ఒక పదవి ఉండేది. బీసీ నేతగా హై కమాండ్



## జవాబుదారీతనం పెంచేందుకే

- సెంట్రలైజ్డ్ ప్రొక్యూర్‌మెంట్‌తో జవాబుదారీతనం
- విద్యార్థులకు సకాలంలో పాఠ్య సామగ్రి అందాలి
- వస్తువుల నాణ్యత విషయంలో రాజీపడొద్దు
- ప్రతి విద్యార్థి నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకోవాలి



- మిగతా 3వ పేజీలో

## బిఆర్ఎస్ వరుస సభలు!

### ఈసారి వరంగల్ లో సత్తా చాటాలని నిర్ణయం

- రైతు సభగా నామకరణం
- భారీగా జన సమీకరణకు ఏర్పాట్లు
- జగిత్యాల సభ ఊపు కొనసాగింపు




తెలంగాణ రాజకీయాల్లో పూర్వ వైభవం దిశగా అడుగులు వేయాలని భావిస్తోంది గులాబీ పార్టీ. మొన్నటి జగిత్యాల సభలో కెసిఆర్ హాజరయ్యేసరికి పార్టీ శ్రేణుల్లో జోష్ నెలకు ఉంది. ఇదే ఉత్సాహంతో ముందుకు వెళ్లాలని భావిస్తోంది ఆ పార్టీ. అందుకే ఈసారి వరంగల్లో భారీ బహిరంగ సభ నిర్వహించేందుకు ప్లాన్ చేస్తోంది.

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:** దీనికి రైతు సభగా పేరు పెట్టనున్నట్లు తెలుస్తోంది. రైతుల సమస్యపై గులాబీ పార్టీ ఫుల్ ఫోకస్ పెట్టింది. అందులో భాగంగానే వరంగల్లో భారీ బహిరంగ సభ తలపెట్టింది. అయితే ఈ సభకు కేసిఆర్ హాజరవుతారా? లేదా? అన్నది ఇంకా సస్పెన్షన్ గానే ఉంది. ఒకవేళ కెసిఆర్ హాజరు కాకుంటే మాత్రం మరోసారి గులాబీ పార్టీ శ్రేణులు డీలా పడినట్టే. అందుకే కెసిఆర్ తప్పకుండా

మిగతా 2లో

## టీఆర్ఎస్ కవితదే

తెలంగాణ రాజకీయాల్లో మరో కీలకమైన ఘట్టం చోటుచేసుకుంది. దశాబ్దాల పాటు తెలంగాణ సెంటిమెంట్‌కు మారుపేరుగా నిలిచిన 'టీఆర్ఎస్' పేరు కల్వకుంట్ల కవిత చేతుల్లోకి వెళ్లింది. ఆమె ఇటీవల నూతనంగా ప్రారంభించిన పార్టీకే టీఆర్ఎస్ పేరును కేంద్ర ఎన్నికల కమిషన్ కేటాయించింది. అయితే కవిత ప్రకటించినట్లుగా పార్టీ పూర్తి పేరును 'తెలంగాణ రాష్ట్ర సేన'గా కాకుండా.. 'తెలంగాణ రక్షణ సేన' అనే పేరుతో ఆమోదం తెలిపింది. ఈ పరిణామంతో కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ కు షాకిచ్చింది.

### ఖాయం చేసిన కేంద్ర ఎన్నికల కమిషన్

#### అధికారికంగా ఆమోదిస్తూ ఉత్తర్వులు

- 'తెలంగాణ రక్షణ సేన' పేరు కేటాయింపు
- కేసీఆర్ శిబిరానికి అతిపెద్ద ఎదురుదెబ్బ
- గ్రామీణ ప్రాంతాల్లో గులాబీ పార్టీని
- ఇప్పటికీ టీఆర్ఎస్ గానే గుర్తిస్తున్న ప్రజలు
- కవిత టీఆర్ఎస్ తో గందరగోళానికి అవకాశం

కవిత తన పార్టీ పేరును 'టీఆర్ఎస్' అంటూ పొడి అక్షరాలతో ప్రకటించినప్పుడే ఆ పేరు బీఆర్ఎస్ నుంచి చేజారనున్నట్టు దాదాపు స్పష్టమైంది. దానిని అడ్డుకునేందుకు ఎన్నికల కమిషన్ వద్ద గులాబీ పార్టీ ఎన్ని ప్రయత్నాలు చేసినా.. సఫలం కాలేకపోయింది. తాము తిరిగి 'టీఆర్ఎస్' గా మారే ప్రయత్నాల్లో



మిగతా 3లో

## సీఎంగా విజయ్!

### తమిళనాడులో అప్పుడే ప్రారంభమైన చర్చలు

- ఎగ్జిట్ పోల్స్ గందరగోళం నడుమ అన్న డిఎంకె- టీవీకే మధ్య సంప్రదింపులు
- ఎక్కువ సీట్లు వచ్చిన వారికి సీఎం పదవి.. రెండో పార్టీకి డిప్యూటీ సీఎం పోస్ట్
- కీలక ప్రతిపాదనలపై జోరుగా చర్చలు

**క్రైమ్ మిర్రర్, ఎలక్షన్ డెస్క్:** తమిళనాడులో హోరాహోరీ పోరు సాగింది. అక్కడ త్రిముఖ పోరు ఉంది. అయితే కొత్తగా వచ్చిన విజయ్ పార్టీతో అంతిమంగా అధికార డిఎంకె కు లాభమని అంతా భావించారు. ఎన్నికల్లో అధికార పార్టీ వైపే మొగ్గు ఉందని మెజారిటీ విశ్లేషకులు అభిప్రాయపడ్డారు. కానీ పోలింగ్ ముగిసిన తర్వాత ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు గందరగోళంగా వచ్చాయి.

మిగతా 3లో



2లో

## మహానాడు వేదిక మార్పు!




తెలుగుదేశం పార్టీకి పండుగ మహానాడు. ఆ పార్టీ ఆవిర్భావం నుంచి ఏటా మహానాడు నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తుంది. నందమూరి తారక రామారావు జయంతి నాడు పండుగ వాతావరణం లో మూడు రోజులపాటు నిర్వహించుకుంటుంది తెలుగుదేశం పార్టీ ఆ వేడుకను. ఉమ్మడి రాష్ట్రంలో అయినా.. నవ్యాంధ్రప్రదేశ్ లో అయినా.. ప్రతి ఏటా ప్రాంతాలవారీగా నిర్వహిస్తూ పార్టీ శ్రేణులకు దిశ నిర్దేశం చేస్తుంది నాయకత్వం. అయితే ఈసారి ఆ అరుదైన అవకాశం ఉత్తరాంధ్రాకు లభించింది.

- శ్రీకాకుళం నుంచి గుంటూరుకు
- ప్రధాని నరేంద్ర మోడీ ఉత్తరాంధ్ర పర్యటన కావడమే కారణం
- ఒకే సమయంలో రెండు సభల నిర్వహణ సాధ్యం కాదు
- అందుకే మార్చేసిన టిడిపి నాయకత్వం

**క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో:** శ్రీకాకుళం జిల్లాలో మహానాడు నిర్వహణకు పార్టీ నాయకత్వం సిద్ధపడింది. కానీ ప్రధాని నరేంద్ర మోడీ పర్యటనతో ఆ ఛాన్స్ కోల్పోయింది శ్రీకాకుళం. ప్రధాని నరేంద్ర మోడీ జూన్ లో పర్యటన నేపథ్యంలో

మిగతా 2,లో

## ఈసారి దీదీ కి కష్టమే!

- తేల్చి చెబుతున్న ఎగ్జిట్ పోల్స్ సంస్థలు
- 90 శాతానికి పైగా ఓటింగ్
- ప్రభుత్వ వ్యతిరేక ఓటు ఏకీకృతం
- మమతా బెనర్జీకి తగ్గుతున్న ఆశలు

క్రైమ్ మిర్రర్, ఎలక్షన్ డెస్క్ : బెంగాల్లో ఈసారి దీదీకి కష్టమా? బిజెపికే ఛాన్స్ ఉందా? అనే సందేహాలు కలిగేలా



మిగతా 2,3లో

## బెంగాల్ ఫలితాలను చెప్పలేం!

- చేతులెత్తేసిన యాక్సిస్ మై ఇండియా సంస్థ
- అంతా సైలెంట్ ఓటింగ్
- మనసులో మాట బయట పెట్టని ఓటర్లు
- అందుకే ఫలితాలను ప్రకటించలేమని ప్రకటన

క్రైమ్ మిర్రర్, ఎలక్షన్ డెస్క్: ఎగ్జిట్ పోల్స్ ను ఎగ్జాక్ట్ పోల్స్ అంటారు. ఎందుకంటే అంత ఖచ్చితంగా ఉంటాయి




# బెంగాల్ ఫలితాలను చెప్పలేం!

అనేది ఒక అర్థం. కానీ ఇప్పుడు ఎగ్జిట్ పోల్స్, సర్వేల తీరు మారిపోయింది. తమకు అనుకూలమైన రాజకీయ పార్టీలకు ఫలితాలు ఇవ్వడం పరిపాటిగా మారింది. అయితే అన్ని సర్వే సంస్థలను, ఎగ్జిట్ పోల్స్ ను ఆ తాటిన కట్టలేం. దేశంలో అటువంటి ట్రాక్ రికార్డు దక్కించుకున్నది యాక్సిస్ మై ఇండియా సంస్థ. ఎంత నిబద్ధత చాటుకుందో తాజాగా పశ్చిమ బెంగాల్ ఫలితాల విషయంలో అర్థం అవుతుంది. ఆ రాష్ట్ర ప్రజలు యాక్సిస్ మై ఇండియా సర్వే ఫలితాల కోసం ఆశగా ఎదురు చూస్తుండగా.. ఆ సంస్థ అనూహ్య నిర్ణయం తీసుకుంది. బెంగాల్ ప్రజలకు షాక్ ఇచ్చింది. ఎగ్జిట్ పోల్స్ అంచనాలను పాము విడుదల చేయడం లేదని ఆ సంస్థ అధినేత ప్రదీప్ గుప్తా ప్రకటించడం పొలిటికల్ వర్గాల్లో చర్చకు దారితీస్తోంది. ఒక సర్వే సంస్థ తన ఫలితాలను వెల్లడించడానికి నిరాకరించడం రాజకీయ వర్గాల్లో పెద్ద చర్చకు దారితీసింది.

**హోరాహోరీగా ఫైట్..**

పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలు యుద్ధాన్ని తలపించాయి. హోరా హోరీగా సాగింది ఆ పోరు.. అయితే అన్ని సర్వే సంస్థల మాదిరిగానే యాక్సిస్ మై ఇండియా కూడా సర్వే చేసింది. 294 నియోజకవర్గాల్లో 80 బృందాలతో.. దాదాపు 13250 మంది ఓటర్లను పలకరించింది. అయితే క్షేత్రస్థాయిలో ఓటర్ల ప్రవర్తన అత్యంత విచిత్రంగా ఉంది. సర్వే కోసం సంప్రదించిన ఓటర్లలో ఏకంగా 70 శాతం మంది తమ మనసులో మాట చెప్పడానికి నిరాకరించారు. బెంగాల్ రాజకీయాల్లో ఉన్న సంక్లిష్టతకు ఓటర్లు సైతం ఎటు తేల్చుకోలేకపోతున్నారు అంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. బెంగాల్ రాజకీయాల్లో ఉండే తీవ్రమైన ఉద్రిక్తతల వల్ల కావచ్చు. లేకుంటే మరి ఇతర కారణాల వల్ల కావచ్చు. ఓటర్లు తమ ఓటు ఎవరికో చెప్పడానికి తీవ్రంగా సంకోచిస్తున్నట్లు మాత్రం అర్థమవుతోంది. అయితే కేవలం 30 శాతం మంది ఇచ్చిన సమాచారంతో ఫలితాలను అంచనా వేయడం సహేతుకం కాదని యాక్సిస్ మై ఇండియా సంస్థ బెంగాల్ ఫలితాలను వెల్లడించలేకపోయింది.



## తప్పుడు లెక్కలతో చెప్పలేం

అయితే ఇదే విషయంపై యాక్సిస్ మై ఇండియా సంస్థ అధినేత ప్రదీప్ గుప్తా పూర్తి స్పష్టతనిచ్చారు. తమ సంస్థకు ఉన్న ట్రాక్ రికార్డ్, పారదర్శకతను కాపాడుకోవడం తమకు ముఖ్యమని చెప్పారు. తప్పుడు లెక్కలతో ప్రజలను అయోమయానికి గురి చేసే కంటే.. ఫలితాలను ప్రకటించకుండా నిలిపి వేయడమే ఉత్తమమని భావించి.. సర్వే ఫలితాలను వెల్లడించలేదని ఆయన చెప్పుకొచ్చారు. సాధారణంగా ఏ సర్వే సంస్థ అయినా తమ అంచనా తప్పిన పర్వాలేదని ఫలితాలను వెల్లడిస్తుంది. కానీ యాక్సిస్ మై ఇండియా వంటి సంస్థ అందుకు భిన్నం. దీనిని బట్టి తెలుస్తోంది పశ్చిమ బెంగాల్ ఎన్నికల సరళి. అక్కడ సైలెంట్ ఓటు బ్యాంకు అనేది ఫలితాలను తారుమారు చేసే అవకాశం ఉంది. చూడాలి మరి ఏం జరుగుతుందో.

# మహానాడు వేదిక మార్పు!

మహానాడు నిర్వహణను శ్రీకాకుళం నుంచి నెల్లూరుకు బదిలీ చేసింది టిడిపి నాయకత్వం.

**గత ఏడాది రాయలసీమలో..**

2024లో అధికారంలోకి వచ్చింది టిడిపి. అప్పట్లో మే నెలలో ఎన్నికల సమయం కావడంతో మహానాడు నిర్వహణకు అవకాశం లేకుండా పోయింది. అయితే 2025లో మాత్రం కడప జిల్లాలో నిర్వహించి రాయలసీమలో గర్జించింది టిడిపి. అయితే ఈసారి ఉత్తరాంధ్రకు ఆ అవకాశం ఇవ్వాలని చూసింది. ఎందుకంటే ఉత్తరాంధ్రలో దాదాపు స్లీప్ చేసింది టిడిపి కూటమి. 34 అసెంబ్లీ స్థానాలు ఉన్న ఉత్తరాంధ్రలో ఏకంగా 32 సీట్లను సొంతం చేసుకుంది. ఆ బలాన్ని అలాగే పదిల పరుచుకోవాలని చూసి ఈసారి టిడిపి పండుగను ఉత్తరాంధ్రలో జరుపుకోవాలని చూసింది. శ్రీకాకుళం జిల్లాలో నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేసింది. కానీ ఇంతలోనే ఉత్తరాంధ్రలో ప్రధాని నరేంద్ర మోడీ పర్యటనతో మహానాడు ను.. దక్షిణ కోస్తాకు బదిలీ చేసింది టిడిపి నాయకత్వం.

**భోగాపురం ఎయిర్పోర్ట్ ప్రారంభోత్సవం..**

ప్రధాని నరేంద్ర మోడీ జూన్లో ఉత్తరాంధ్రలో పర్యటించే అవకాశం ఉంది. విజయనగరం జిల్లా భోగాపురం లో అంతర్జాతీయ విమానాశ్రయ నిర్మాణం దాదాపు పూర్తయిన సంగతి తెలిసిందే. ఇప్పటికే అక్కడ విమాన రాకపోకలకు సంబంధించి ట్రయల్ రన్ కూడా పూర్తయింది. పనులు కూడా శతశాతం పూర్తయ్యాయి. ఈ పరిస్థితుల్లో భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభం వేడుకగా జరపాలని కూటమి ప్రభుత్వం భావించింది. జూన్ నెలలో కానీ.. జూలై నెలలో కానీ ప్రధాని నరేంద్ర మోడీ చేతుల మీదుగా ఈ విమానాశ్రయం ప్రారంభించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల సన్నాహాలు చేస్తోంది. లక్షలాదిమంది జనాభా తో పూర్తి మైలేజ్ వచ్చేలా ప్లాన్ చేస్తోంది. అయితే అంతకు నెల రోజుల ముందే మహానాడు నిర్వహణ సమంజసం కాదని భావించింది. ఒకే ప్రాంతంలో నెలల వ్యవధిలో సభల నిర్వహణ అనేది భావ్యం కాదని తేల్చింది. అందుకే మహానాడు నిర్వహణను వేరే చోటకు బదలాయించింది.

**దక్షిణ కోస్తాకు చాన్స్..**

ఇప్పటికే శ్రీకాకుళం జిల్లాలో మహానాడు నిర్వహణకు సంబంధించి కొన్ని స్థలాలను కూడా సేకరించింది. అయితే ఇప్పుడు ప్రధాని పర్యటన దృష్ట్యా నెల్లూరుకు మహానాడును షిఫ్ట్ చేసింది. నెల్లూరు జిల్లా కూడా ఈసారి టిడిపికి కంచుకోటలా మారింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం తర్వాత ఆ జిల్లా ఆ పార్టీకి ఏకపక్షంగా అండగా నిలుస్తూ వచ్చింది. అయితే 2024 ఎన్నికల్లో మాత్రం టిడిపి ఆ జిల్లాలో స్వీప్ చేసింది. ఆ బలాన్ని అలా ఉంచుకోవాలి అంటే అక్కడ మహానాడు నిర్వహణ చేయాలని ఆ జిల్లా నేతలు ప్రతిపాదన పెట్టారు. పైగా దక్షిణ కోస్తాలో పార్టీకి ఒక ఊపు వచ్చేలా కార్యక్రమం నిర్వహించాలన్నది హై కమాండ్ భావన. అందుకే ఇప్పుడు మహానాడు ను అక్కడకు షిఫ్ట్ చేసింది.

# ఆదిలోనే కవితకు షాక్!

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:**

తెలంగాణ రాజకీయాల్లో బలమైన ముద్ర చాటాలని భావిస్తున్నారు కల్వకుంట్ల కవిత. తనదంతా స్వతంత్ర భావజాలం అని.. తెలంగాణ వాదం అస్తిత్వం కోసం పోరాడుతానని చెప్పుకొచ్చారు ఆమె. భిన్నమైన రాజకీయాలకు వేదికగా నిలుస్తానని కూడా చెప్పారు. కానీ ఎందుకో ఆమె ప్రారంభంలోనే తడబడ్డారు. పార్టీ ఆవిర్భావ సభలో మాత్రం తెలంగాణ రాజకీయాలకు గట్టి సంకేతాలు పంపారు. కానీ పార్టీ పేరు విషయంలో మాత్రం వరుసగా ఆమె తప్పులు చేస్తున్నారు. అత్యంత కీలకమైన పార్టీ పేరులోనే ఇప్పుడు తేడా కొడుతోంది. తెలంగాణ రాష్ట్ర సేన పేరుతో ఆమె భారీ ఆవిష్కరణ చేశారు. కానీ కొద్ది రోజుల వ్యవధిలోనే రాష్ట్ర సేన బదులు.. తెలంగాణ రక్షణ సేన అని ఎలక్షన్ కమిషన్ ఆమోదించడం మాత్రం ఒక వైఫల్యంగానే భావించవచ్చు.

**టెక్నికల్ అంశాలతో..**

టిఆర్ఎస్ ను మళ్ళీ పునరుద్ధరిస్తున్నట్లు ఆర్భాటంగా ప్రకటించారు కల్వకుంట్ల కవిత. అయితే అంతా తెలంగాణ రాష్ట్ర సమితి అనుకున్నారు. కానీ టెక్నికల్ అంశాలు తెరపైకి రావడంతో అది వీలుపడలేదు. అందుకే తెలంగాణ రాష్ట్ర సేనగా ప్రకటించినట్లు ఆమె చెప్పుకొచ్చారు. తీరా ఎన్నికల సంఘం ఆమోదం పొందేసరికి తెలంగాణ రక్షణ సేనగా పేరు మార్పు అనేది ఎంత మాత్రం మింగుడు పడడం లేదు. ఆదిలోనే తప్పటడుగులు పడినట్లు అయింది. అసలు తెలంగాణ రాష్ట్ర సేన సంగతి ఏంటి? అని వస్తున్న సందేహాలకు కవిత కూడా సమాధానం ఇవ్వడం లేదు. అసలు తెలంగాణ రాష్ట్ర సేన పేరు కోసం ఆమె దరఖాస్తు చేయలేదన్న ప్రచారం నడుస్తోంది. అసలు పార్టీ కోసం పంపిన 5 పేర్ల ప్రతిపాదనలో తెలంగాణ రాష్ట్ర సేన అనే పేరు లేదని స్వయంగా కవిత వెల్లడించడం విశేషం.

**రాష్ట్రవ్యాప్తంగా నడిచిన హడావిడి..**

రాష్ట్రవ్యాప్తంగా కవిత అనుచరులు తెలంగాణ రాష్ట్ర సేన పేరుతో తెగ హడావిడి చేశారు. పార్టీ అజెండా, జండా ఆవిష్కరణ సమయంలోను రాష్ట్ర సేనగా పేర్కొన్నారు. కానీ ఇప్పుడు అధికారిక ఉత్తర్వుల్లో మాత్రం రక్షణ సేన అని ఉండడం.. దానికి కనీసం వివరణ ఇచ్చే ప్రయత్నం కూడా చేయలేదు కవిత. వాస్తవానికి ఆ పార్టీకి చెందిన సోషల్ మీడియా ఖాతాలను రాష్ట్ర సేన పేరుతోనే ప్రారంభించారు. కానీ ఇప్పుడేమో రక్షణ సేన అని మార్చారు. దీని వెనుక పెద్ద కథ నడిచినట్లు స్పష్టమవుతోంది. మళ్లీ టిఆర్ఎస్ను పునరుద్ధరించామన్న సంకేతాలను ప్రజల్లోకి పంపించడం కోసమే రాష్ట్ర సేనగా అప్పట్లో పేర్కొన్నారు. గులాబీ పార్టీ నుంచి అభ్యంతరాలు వ్యక్తం కావడంతోనే వెనక్కి తగ్గారు. అందుకే చివరికి రక్షణ సేన పేరుతో సరిపెట్టుకున్నారు అనే అనుమానాలు ఉన్నాయి. అయితే మొన్నటి ఆవిర్భావ సభలో ప్రకటనకు.. ఇప్పుడు ఎన్నికల సంఘం ఉత్తర్వులకు అస్సలు సంబంధం లేదు. దీంతో ఒక రకమైన గందరగోళం కనిపిస్తోంది. పార్టీ ప్రారంభ సమయంలోనే ఈ తరహా వాతావరణం అంత సహేతుకం కాదు.

# బిఆర్ఎస్ వరుస సభలు!

(మొదటి పేజీ తరువాయి)

హాజరయ్యేలా పార్టీ నాయకత్వం ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది.

**అదే దూకుడుతో..:** తెలంగాణ రాజకీయాల్లో దూకుడు పెంచాలని గులాబీ బాస్ భావిస్తున్నారు. అందుకే సరికొత్త కార్యాచరణకు సిద్ధమవుతున్నారు. జగిత్యాలలో కాంగ్రెస్ కురువృద్ధుడు జీవన్ రెడ్డి ఆ పార్టీని వీడి గులాబీ పార్టీలో చేరిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభ పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. అదే ఊపును కొనసాగించేందుకు వరంగల్ వేదికగా భారీ రైతు బహిరంగ సభ నిర్వహించేందుకు గులాబీ దళం గట్టిగానే ప్లాన్ చేసింది. ఈ సభ ద్వారా రైతుల సమస్యను ఎండగట్టడంతో పాటు పార్టీ క్యాడర్లో భరోసా ఇచ్చేందుకు హై కమాండ్ గట్టి ప్రయత్నాలు చేయనున్నట్లు తెలుస్తోంది.

**ఎన్నికల మూడ్ రావడంతో..**

ఎన్నికల సమీపిస్తున్న నేపథ్యంలో వరుసగా సభలు నిర్వహించి ప్రజలతో మమేకం కావాలని చూస్తోంది గులాబీ పార్టీ నాయకత్వం. అయితే ఇప్పటికే పార్టీ బాధ్యతలను పూర్తిగా కేటీఆర్ పై పెట్టారు కేసీఆర్. అందుకే చాలా రోజులుగా పార్టీకి దూరంగా ఉంటూ వచ్చారు. కానీ కెసిఆర్ జగిత్యాల సభకు హాజరయ్యేసరికి పూర్తిగా సీన్ మారింది. దీనిని మరింత పట్టు బిగించేందుకు కేసిఆర్ రంగంలోకి దిగుతారని తెలుస్తోంది. ప్రధానంగా తెలంగాణలో ఎన్నికల మూడ్ వస్తోంది. ప్రధానంగా రైతుల రుణమాఫీ, కరువు పరిస్థితులు, ధాన్యం కొనుగోళ్లలో జరుగుతున్న జాప్యం పై ప్రభుత్వాన్ని నిలదీసేందుకు కేసిఆర్ స్వయంగా రంగంలోకి దిగాలని పార్టీ నేతలు కోరుతున్నారు. బలమైన సెంటిమెంట్ కలిగిన ప్రాంతం వరంగల్. అక్కడ కెసిఆర్ గళం విప్పితే రాష్ట్రవ్యాప్తంగా పొలిటికల్ సీన్ మారుతుందని భారత రాష్ట్ర సమితి వర్గాలు ఆశాభావంతో ఉన్నాయి. ప్రస్తుతం నెలకొన్న వ్యవసాయ సంక్షోభాన్ని ప్రధాన అజెండాగా మార్చుకోవాలని బిఆర్ఎస్ వ్యూహరచన చేస్తోంది. ముఖ్యంగా రైతు భరోసా అమలులో జాప్యం, పంట నష్టపరిహారం వంటి అంశాలపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టడమే ఈ సభ ముఖ్య ఉద్దేశ్యం. అందుకే తప్పకుండా కేసీఆర్ హాజరైతే పార్టీకి ఒక ఊపు వస్తుందని ఆ పార్టీ నేతలు భావిస్తున్నారు.

**భారీగా జన సమీకరణ..**

గులాబీ పార్టీ వరంగల్ సభకు సంబంధించి జన సమీకరణ ఇప్పటికే ప్రారంభం అయినట్లు ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఒక్క వరంగల్ మాత్రమే కాదు.. చుట్టుపక్కల జిల్లాలనుంచి భారీగా జన సమీకరణ చేసేందుకు కసరత్తు మొదలైనట్లు సమాచారం. అయితే ఈ సభ వెనుక బహుముఖ వ్యూహం ఉన్నట్లు తెలుస్తోంది. కవిత పార్టీ నుంచి వచ్చే ముప్పు తగ్గించుకోవడానికి.. పార్టీ నుంచి వలసలను అడ్డుకోవడానికి కూడా ఇలాంటి భారీ సభలు అవసరమని గులాబీ పార్టీ అగ్ర నాయకత్వం భావిస్తోంది. తెలంగాణ సమాజంలో గులాబీ పార్టీ ప్రభావం తగ్గలేదని.. కెసిఆర్ నాయకత్వంపై ప్రజల్లో నమ్మకం సన్నగిల్ల లేదని చాటి చెప్పేందుకు ఈ సభలు దోహదం చేస్తాయని గులాబీ పార్టీ శ్రేణులు భావిస్తున్నాయి. చూడాలి వారి ధీమా ఎంతవరకు వర్కౌట్ అవుతుందో..

## ఉద్యోగాల కల్పన లక్ష్యంగా కృషి

**కేబినేట్ సబ్‌కమిటీ భేటీలో మంత్రులు**

అమరావతి,ఏప్రిల్30: ఉద్యోగాల సృష్టిలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని అధికారులకు కేబినేట్ సబ్‌కమిటీ సూచించింది. ఏపీ మంత్రివర్గ ఉపసంఘ సమావేశం గురువారం రాష్ట్ర సచివాలయంలో జరిగింది. ఈ భేటీలో పలు కీలక అంశాలపై అధికారులతో మంత్రులు చర్చించారు. ప్రధానంగా ఏపీలో 20 లక్షలకు పైగా ఉద్యోగ కల్పన లక్ష్యంపై మంత్రులు మాట్లాడారు. అలాగే, ఇన్వెస్ట్‌మెంట్, ఎంప్లాయిమెంట్‌పై మంత్రులు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ భేటీలో మంత్రులు కందుల దుర్గేశ్, టీజీ భరత్, గొట్టిపాటి రవి కుమార్, కొండపల్లి శ్రీనివాస్, సీఎస్ జి. సాయిప్రసాద్ హాజరయ్యారు. ఉద్యోగ వివరాలు ఒకే పోర్టల్‌లో నమోదు చేయాలని మంత్రులు ఆదేశించారు. పారదర్శకంగా ఉద్యోగ డేటా నమోదు చేయాలని సూచించారు. శాఖల వారీగా నిరంతర పర్యవేక్షణకు ఆదేశాలు జారీ చేశారు. భారీ, మధ్య, చిన్న పరిశ్రమల స్థాపనపై అధికారులు దృష్టిసారించాలని అన్నారు. ఎంఎస్ఎంఈల ద్వారా ఉద్యోగాల విస్తరణకు ప్రాధాన్యం కల్పించాలని చెప్పారు. ఉద్యోగాల కల్పన వివరాలు ఖచ్చితంగా నమోదు చేయాలని సూచించారు.

# విహెచ్ కు పదవి!

(మొదటి పేజీ తరువాయి)

సైతం ఎంతో గుర్తింపు ఇచ్చేది. కానీ తెలంగాణలో అధికారంలోకి వచ్చిన తరువాత ఏదో ఒక పదవి తనకు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేస్తూనే ఉన్నారు. కానీ ఏ పదవి ఆయనకు వరించలేదు. మొన్ననే రాజ్యసభ పదవి కోసం గట్టి ప్రయత్నాలు చేశారు. కానీ వర్కౌట్ కాలేదు. తీవ్ర అసంతృప్తితో ఉన్న హనుమంతరావుకు ఇప్పుడు బీసీ సంక్షేమ, అభివృద్ధి ప్రభుత్వ సలహాదారుగా నియమిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. క్యాబినెట్ ర్యాంకింగ్ తో కూడిన పదవి ఇది. దీంతో హనుమంతరావు ఇకనుంచి అయినా సంతృప్తి చెందుతారా? లేదా? అన్నది చూడాలి.

**సీనియర్ మోస్ట్ లీడర్..**

తెలంగాణలో సీనియర్ మోస్ట్ లీడర్ హనుమంతరావు. కాంగ్రెస్ పార్టీలోనే సుదీర్ఘకాలం కొనసాగుతూ వచ్చారు. అయితే ఆయన ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేసింది లేదు. 1980 నుంచి 1984 మధ్య ఆయన ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో వెనుకబడిన, గిరిజన సంక్షేమ శాఖ మంత్రిగా వ్యవహరించారు. 1992లో తొలిసారిగా రాజ్యసభకు నామినేట్ అయ్యారు. 2004లో కాంగ్రెస్ పార్టీ మరో ఛాన్స్ ఆయనకు ఇచ్చింది. 2010లో సైతం ఆయన రాజ్యసభకు ఎంపికయ్యారు. అయితే తర్వాత కాంగ్రెస్ పార్టీ దేశంలో ఇబ్బందికర పరిస్థితులు ఎదురు కావడంతో.. హనుమంతురావుకు ఎటువంటి పదవి దక్కలేదు. తెలంగాణలో మాత్రం ఆయన కాంగ్రెస్ పార్టీ వాయిస్ వినిపిస్తూనే ఉన్నారు. రేవంత్ సీఎం అయిన తర్వాత హనుమంతరావుకు ఖచ్చితంగా పదవి ఉంటుందన్న ప్రచారం నడిచింది. అటువంటిదేమీ లేకపోవడంతో పలుమార్లు ఆయన బాహటంగానే తన బాధను వ్యక్తం చేశారు. ఎట్టకేలకు ఆయనకు క్యాబినెట్ ర్యాంకింగ్ తో కూడిన పదవీ దక్కింది.

**తీవ్ర అసంతృప్తితో..**

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండున్నర ఏళ్ళు దాటినా.. హనుమంతరావుకు ఏ పదవి రాకపోవడంతో తీవ్ర అసంతృప్తికి గురయ్యారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు అండగా ఉన్న వారిని మరిచిపోకూడదని పలు సందర్భాల్లో చెబుతూ వచ్చారు. పార్టీలోకి కొత్తగా



వచ్చిన వారికి, ఇతర పార్టీల నుంచి చేరిన వారికి మాత్రమే ప్రాధాన్యమిస్తున్నారని ఆయన పరోక్షంగా అసంతృప్తి వ్యక్తం చేశారు. స్వతహాగా బీసీ అయిన ఆయన బీసీ సంక్షేమం కోసం ఎక్కువగా మాట్లాడుతుంటారు. కుల గణన విషయంలో జాప్యం పై సైతం ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లులో కూడా బీసీలకు ప్రత్యేక హోదా ఉండాలని.. లేకుంటే అగ్రవర్ణాలకి ప్రయోజనం కలుగుతుందని వాదించారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీలో తనకు ప్రాధాన్యం తగ్గిపోతుందని అలకబూనారు. ఎట్టకేలకు ఆయనకు క్యాబినెట్ తో కూడిన సలహాదారు పదవిని కేటాయి చూడాలి మరి వీహెచ్ ఎంతవరకు సంతృప్తి చెందుతారో..

# టీఆర్ఎస్ కవితదే

(మొదటి పేజీ తరువాయి)

ఉన్నామని బీఆర్ఎస్ నేతలు చెప్పినా ఎన్నికల సంఘం పరిగణనలోకి తీసుకోలేదు. పొడి అక్షరాల (టీఆర్ఎస్)తో తమకు సంబంధం లేదని, తాము పార్టీ పేరును మాత్రమే పరిగణణలోకి తీసుకుంటామని చెప్పింది. అన్నట్లుగానే టీఆర్ఎస్ ను కవిత శిబిరానికి ఈసీ ఇచ్చింది, ఈ నిర్ణయం ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో పెను ప్రకంపనలు సృష్టిస్తోంది. వాస్తవానికి

గత కొంతకాలంగా కవిత తన రాజకీయ భవిష్యత్తుపై స్పష్టమైన ప్రణాళికతో ఉన్నారనే ప్రచారం జరుగుతోంది. ఇందులో భాగంగానే ఆమె కొత్త పార్టీని స్థాపించే దిశగా అడుగులు వేశారు. గత వారం ఆమె తన పార్టీ పేరును 'తెలంగాణ రాష్ట్ర సేన'గా ప్రకటించి అందరినీ ఆశ్చర్యపరిచారు. అయితే గులాబీ పార్టీ నాయకత్వం ఈ పరిణామాలను తేలికగా తీసుకుంది. 'టీఆర్ఎస్' అనే పేరును ఇతరులకు కేటాయించడం సాధ్యం కాదని బీఆర్ఎస్ శ్రేణులు ధీమాగా ఉన్నాయి. కానీ కేంద్ర ఎన్నికల సంఘం అనూహ్య నిర్ణయం తీసుకుంటూ కవిత దరఖాస్తును ఆమోదించింది. దీంతో తెలంగాణ రాజకీయాల్లో అత్యంత శక్తివంతమైన బ్రాండ్ నేమ్ ఇప్పుడు కవిత ఖాతాలోకి చేరింది.



**బీఆర్ఎస్‌కు భారీ ఎదురు దెబ్బ?**

టీఆర్ఎస్ పేరును ఎన్నికల కమిషన్ కవితకు కేటాయించడం కేసీఆర్ అండ్ కోకు భారీ ఎదురుదెబ్బగా రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. జాతీయ రాజకీయాల్లో చక్రం తిప్పాలనే లక్ష్యంతో కేసీఆర్ తన పార్టీ పేరును 'తెలంగాణ రాష్ట్ర సమితి' నుండి 'భారత రాష్ట్ర సమితి' (బీఆర్ఎస్)గా మార్చిన విషయం తెలిసిందే. అయితే, అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత మళ్లీ పాత పేరు (టీఆర్ఎస్) వైపు వెళ్తే బాగుంటుందని పార్టీలో అంతర్గత చర్చలు జరిగాయి. తెలంగాణ ప్రజలతో పెనవేసుకుపోయిన ఆ సెంటిమెంట్ పేరును మళ్లీ దక్కించుకోవాలని బీఆర్ఎస్ భావిస్తున్న తరుణంలో కవిత ఆ పేరును రిజిస్టర్ చేయించుకోవడం అత్యంత గులాబీ శిబిరానికి తీవ్ర నష్టం చేకూర్చే అవకాశం ఉందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇకపై బీఆర్ఎస్ పార్టీకి పాత పేరును తిరిగి పొందే మార్గం పూర్తిగా మూసుకుపోయినట్టేనని అంటున్నారు. ఇది కేవలం పేరు మార్పు మాత్రమే కాదని, తెలంగాణ రాజకీయాల్లో ఒక పెద్ద చీలికకు లేదా కొత్త ప్రత్యామ్నాయానికి సంకేతంగా భావించవచ్చని పేర్కొంటున్నారు. 'టీఆర్ఎస్' అనే పేరుకు తెలంగాణ గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికీ తిరుగులేని గుర్తింపు ఉంది. కవిత ఈ పేరును వాడుకోవడం ద్వారా ప్రజల్లోకి సులభంగా వెళ్లవచ్చు. కవిత సొంతంగా పార్టీ పెట్టడం.. అది కూడా పాత పేరుతో రావడం వల్ల బీఆర్ఎస్ క్యాడర్‌లోనూ గందరగోళం ఏర్పడే అవకాశం ఉంది. కాంగ్రెస్, బీజేపీలకు వ్యతిరేకంగా పోరాడుతూనే తన తండ్రి నిర్మించిన వారసత్వ బ్రాండ్‌ను తన ఖాతాలో వేసుకోవడం ద్వారా కవిత తన స్వతంత్ర రాజకీయ అస్తిత్వాన్ని చాటుకోవాలని చూస్తున్నారు. తెలంగాణ సిద్ధాంతం, పోరాటం చుట్టూ తిరిగిన 'టీఆర్ఎస్' పేరును వాడుకుంటూ 'తెలంగాణ రక్షణ సమితి" పేరుతో ఆమె ప్రజల్లోకి వెళ్లనున్నారు. ఈ పరిణామం రాష్ట్రంలో మున్ముందు ఎలాంటి మార్పులకు దారితీస్తుందో వేచి చూడాలి.



# సీఎంగా విజయ్!

దీంతో ఇప్పుడు తమిళనాడులో హంగ్ తప్పదని కొత్త ప్రచారం మొదలైంది. ఇప్పటివరకు ఒకటి రెండు స్థానాలకు మాత్రమే విజయ్ టీవీ కే పరిమితం అవుతుందన్న అంచనాలు ఉండేవి. అయితే ఎగ్జిట్ పోల్స్ ఫలితాల్లో రెండు అంకెల స్కోరు వస్తుందని.. తప్పకుండా విజయ్ కింగ్ మేకర్ అవుతారన్న తాజా అంచనాల నేపథ్యంలో తమిళనాడులో మిగతా రాజకీయ పార్టీలు అప్రమత్తం అయ్యాయి. విజయ్ కోసం అప్పుడే ప్రయత్నాలు ప్రారంభించినట్లు తమిళనాడు పొలిటికల్ వర్గాల్లో ప్రచారం నడుస్తోంది.

**త్రిముఖ పోరు..**

ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైన నాటి నుంచి అధికార డిఎంకె వర్సెస్ ప్రతిపక్ష అన్నాడీఎంకే అన్నట్టు పరిస్థితి ఉండేది. ఆ రెండు పార్టీల మధ్య గట్టి పోటీ ఉంది. కానీ తొలిసారి ఎన్నికల బరిలో దిగిన విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం నిర్ణయాత్మక శక్తిగా మారే సూచనలు కనిపిస్తున్నాయి. ప్రధాన ప్రతిపక్షం అన్నాడీఎంకే, విజయ్ పార్టీ టీవీ కె మధ్య తెర వెనుక రాయబారాలు మొదలైనట్లు తమిళనాడు పొలిటికల్ సర్కిల్స్లో ప్రచారం సాగుతోంది. ఎందుకంటే విజయ్ ఎక్కువగా అధికార డిఎంకెను టార్గెట్ చేసుకున్నారు. ఆయన కోసం బిజెపి ప్రయత్నించిందన్న వార్తలు కూడా వచ్చాయి. బిజెపి అన్నాడీఎంకే లో ప్రధాన భాగస్వామ్య పక్షం. అందుకే కచ్చితంగా విజయ్ బిజెపి ఉన్న అన్న డీఎంకే కూటమి వైపు మొగ్గు చూపుతారు అనేది తమిళనాడు పొలిటికల్ పండితులు చెబుతున్న మాట.

**ఆ రెండు పార్టీలు ఖాయం**

ఒకవేళ తమిళనాడు ఎన్నికల ఫలితాల్లో హంగ్ వస్తే.. అన్నా డీఎంకేకు అధికార డీఎంకేతో సమాన సీట్లు వచ్చి.. విజయ్ నిర్ణయాత్మక శక్తిగా మారితే... బిజెపి చొరవతో అన్నా డీఎంకేతో చేతులు కలపడం ఖాయమని తెలుస్తోంది. ఎగ్జిట్ పోల్స్ గందరగోళంగా ఉన్నప్పటికీ.. అన్నా డీఎంకే, టీవీకే కలిస్తే అధికారం చేపట్టేందుకు సరిపడ మ్యాజిక్ ఫిగర్ వస్తుందని ఆ రెండు పార్టీలు అంచనా వేస్తున్నాయి. అందుకే ఫలితాల అనంతరం కాకుండా ముందుగానే ఒక అవగాహనకు రావాలని రెండు పార్టీల నాయకత్వాలు రంగంలోకి దిగినట్లు తెలుస్తోంది.

**మధ్య మార్గంగా చర్చలు..**

కచ్చితంగా విజయ్ ముఖ్యమంత్రి పదవి ఆశిస్తారు. ఇప్పటికే ఆయన తనకు తాను సీఎం అభ్యర్థిగా ప్రకటించుకున్నారు. మరోవైపు అన్నాడీఎంకే తరపున పళని స్వామి రేసులో ఉన్నారు. ఈ విషయంలో ఉభయల నుంచి కొన్ని రకాల సందిగ్ధతలు ఉన్నాయి. వాటిని అధిగమించేందుకు.. ఏ పార్టీకి ఎక్కువ సీట్లు వస్తే.. ఆ పార్టీకే సీఎం పదవి దక్కాలని.. రెండో పెద్ద పార్టీకి డిప్యూటీ సీఎం పదవితో పాటు కీలక శాఖలు కేటాయించాలన్న ప్రతిపాదనపై చర్చలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. అధికారాన్ని పంచుకోవడం ద్వారా డీఎంకే దూకుడుకు చెక్ పెట్టాలని ఆ రెండు పార్టీలు భావిస్తున్నట్లు సమాచారం. మరి ఏం జరుగుతుందో మే 4న తెలుస్తుంది. హంగ్ వస్తే మాత్రం టీవీ కే విజయ్ తమిళనాడు రాజకీయాల్లో తన ప్రభావం గట్టిగానే చాటి చెప్పే అవకాశం ఉంది.

# జవాబుదారీతనం పెంచేందుకే

హైదరాబాద్,ఏప్రిల్ 30: విద్యార్థులకు అవసరమైన సామగ్రి అంతా సకాలంలో అందేలా చూడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. దుస్తులు, నోటు పుస్తకాలు, ఇతర సామగ్రి సకాలంలో అందితే విద్యార్థులు చదువుపై పూర్తి స్థాయిలో శ్రద్ధ చూపుతారని సీఎం అన్నారు. విద్యా శాఖతో పాటు బీసీ, మైనారిటీ, గిరిజన సంక్షేమ శాఖలు, ఎస్సీ డెవలప్‌మెంట్ శాఖల పరిధిలోని విద్యా సంస్థల్లోని విద్యార్థులకు అందజేసే సామగ్రి సెంట్రలైజ్డ్ ప్రొక్యూర్‌మెంట్‌పై ముఖ్యమంత్రి గురువారం సాయంత్రం సమీక్ష నిర్వహించారు. గతంలో ఏ శాఖకు ఆ శాఖ ప్రొక్యూర్‌మెంట్, సరఫరా చేపట్టడంతో ఏకరూపత లోపించడంతో పాటు అనేక అక్రమాలు చోటుచేసుకునేవని... వాటిని అరికట్టేందుకు సెంట్రలైజ్డ్ ప్రొక్యూర్‌మెంట్ విధానాన్ని తీసుకువచ్చామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. గతంలో దుస్తులు, నోటు పుస్తకాలు, ట్రంక్ పెట్టెలు, ఇతర సామగ్రి సరఫరాకు సంబంధించి ఏ శాఖకు ఆ శాఖ చేపట్టడంతో అవకతవకలకు ఆస్కారం ఉండేదన్నారు. అటువంటి అవకతవకలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని సీఎం స్పష్టం చేశారు. సెంట్రలైజ్డ్ ప్రొక్యూర్‌మెంట్ విధానంతో జవాబుదారీతనం పెరుగుతుందని సీఎం అన్నారు. ప్రభుత్వం విద్యార్థులకు ప్రయోజనం చేకూర్చేందుకు ప్రయత్నం చేస్తుందని... సరఫరాదారుల ప్రయోజనాలు కాపాడేందుకు కాదన్నారు. విద్యార్థులకు అందజేసే నోటు పుస్తకాలు, ట్రంక్ పె÷–టటెలు, ప్లేట్లు, గ్లాసులు, ట్రాక్ షూట్లు, బెడ్ షీట్లు, స్కూల్ బ్యాగ్లు, ఐడీ కార్డులు, యూనిఫాంలు అన్నీ నాణ్యమైనవే ఉండాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. నాణ్యతతో పాటు సకాలంలో అందడంపైనా ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. జూన్ 15 నాటికి విద్యార్థులకు అవసరమైన సామగ్రి అంతా అందాలని, అలా అందగానే సరఫరాదారులకు చెల్లింపులు పూర్తి చేస్తామని సీఎం తెలిపారు. విద్యార్థులకు అందజేసే వస్తువులకు సంబంధించి మండల స్థాయిలో ఒక నోడల్ అధికారిని నియమించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. అక్కడి నుంచి క్షేత్ర స్థాయిలో గ్రామాల్లోని పాఠశాలలు, హాస్టళ్లకు వస్తువులు సరఫరా జరిగేలా చర్యలు చేపట్టాలని, సరఫరాకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు తీయించాలన్నారు. ప్రతి విద్యార్థికి వారికి అవసరమైన సామగ్రి అంతా అందిందా లేదా అనే దానిని చెక్ చేసుకోవాలని సీఎం ఆదేశించారు. నోటు పుస్తకాలు, యూనిఫాం, ఇతర సామగ్రి క్వాలిటీ... వాటిని అందుకున్న తర్వాత వారి భావాలను తెలియజేసేందుకు విద్యార్థుల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకోవాలని సీఎం సూచించారు.

# ఈసారి దీదీ కి కష్టమే!



(మొదటి పేజీ తరువాయి)

ఎగ్జిట్ పోల్స్ సర్వేలు వచ్చాయి. పైగా రెండో విడత పోలింగ్ సమయంలో సైతం మమతా బెనర్జీ చేసిన వ్యాఖ్యలు ఈ అనుమానాలకు బలం చేకూర్చాయి. మొత్తం కేంద్ర బలగాలతో పోలింగ్ జరగడాన్ని మమతా బెనర్జీ తప్పు పట్టారు. రాష్ట్ర పోలీసులు అస్సలు కనిపించలేదని.. మొత్తం సిఆర్పిఎఫ్ జవాన్లతో బెంగాల్ ను ముంచేసారని మమతా బెనర్జీ చెప్పడం ఇప్పుడు హాట్ టాపిక్ అవుతోంది. ఆమెలో ధైర్యం సడలిందని.. అదే సమయంలో ఎగ్జిట్ పోల్స్ సైతం బిజెపి విజయం అని తేల్చి చెప్పడం బెంగాల్ రాజకీయాల్లో సరికొత్త పొలిటికల్ హిట్.

**ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు వెల్లడి..**

పోలింగ్ రెండు విడతలు ముగిసే సరికి ఎగ్జిట్ పోల్స్ తమ ఫలితాలను వెల్లడించాయి. 294 అసెంబ్లీ స్థానాలు ఉన్న పశ్చిమ బెంగాల్లో బిజెపికి చాన్స్ ఉందంటూ మెజారిటీ ఎగ్జిట్ పోల్స్ సంస్థలు చెప్పుకొచ్చాయి. బిజెపికి 150 నుంచి 170 సీట్లు వచ్చే ఛాన్స్ ఉందని ఎగ్జిట్ పోల్స్ తేల్చడం విశేషం. అదే జరిగితే తొలిసారిగా పశ్చిమ బెంగాల్ కోటపై కాషాయ రంగు జెండా ఎగిరినట్టే. జాతీయ రాజకీయాల్లో కూడా సమూల మార్పులు చోటు చేసుకున్నట్టే. మమతా బెనర్జీ రెక్కలు విరిగినట్టే. ప్రధాని నరేంద్ర మోడీ ఆధిపత్యం మరింత పెరిగినట్టే. ఇండియా కూటమి ఆశలు గల్లంతైనట్టే. పశ్చిమ బెంగాల్లో 90 శాతానికి పైగా ఓటింగ్ నమోదయింది. అయితే ఈ స్థాయిలో ఓటింగ్ ఎప్పుడు అధికార పార్టీకి అనుకూలం. కానీ ఎగ్జిట్ పోల్స్ మాత్రం ప్రభుత్వానికి వ్యతిరేక ఫలితాలు ఇవ్వడం విశేషం. ప్రధానంగా మహిళలతో పాటు కొన్ని వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా ఓటింగ్ లో పాల్గొన్నారు. అయితే ఆ వర్గం ఎటు అన్నది తేలడం లేదు. కానీ ప్రభుత్వ వ్యతిరేక ఓటు ఏకీకృతం అయిందని ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు చెబుతున్నాయి. ప్రభుత్వానికి వ్యతిరేకవర్గాలన్నీ బిజెపికి గుంప గుత్తిగా ఓటు వేసాయి అన్నది స్పష్టంగా తెలుస్తుంది. అదే సమయంలో మహిళలు పెద్ద ఎత్తున ఓటింగ్లో పాల్గొనడం చూస్తుంటే మాత్రం సంక్షేమ పథకాలు వర్కౌట్ అయ్యేలా ఉన్నాయి.

**దక్షిణ బెంగాల్ పోతే మాత్రం..**

ప్రధానంగా దక్షిణ బెంగాల్ అనేది పశ్చిమ బెంగాల్ ఫలితాలను నిర్దేశించనుంది. ఇది తృణమూల్ కాంగ్రెస్కు అతి బలమైన ప్రాంతం. ఇక్కడ కానీ మమతా బెనర్జీకి పట్టు తప్పితే.. భారతీయ జనతా పార్టీకి పశ్చిమ బెంగాల్ చిక్కడం ఖాయం. అలాగని మమతా బెనర్జీకి తక్కువగా అంచనా వేయలేం. ఎందుకంటే ఎగ్జిట్ పోల్స్ లో ఆ పార్టీకి సైతం మెజారిటీ ఇచ్చాయి కొన్ని సంస్థలు. ఏకంగా 190 సీట్ల వరకు రావచ్చు అని కొన్ని సర్వే సంస్థలు తేల్చి చెప్పాయి. అయితే ఒక్కటి మాత్రం నిజం. బెంగాల్లో పోరు ఉంది. ఎవరు గెలిచినా తక్కువ మెజారిటీతోనే. దీనిపై మే నాలుగున ఫలితాలు వచ్చిన తరువాత క్లారిటీ వస్తుంది.

# అక్రిడేషన్ కార్డులను అందచేసిన పొంగులేటి

## అర్హులందరికీ అందచేస్తామని ప్రకటన



హైదరాబాద్,ఏప్రిల్30 :జర్నలిస్టులు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న కొత్త అక్రిడిటేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ ఎట్టకేలకు ప్రారంభమైంది. గురువారం హైదరాబాద్ హిమాయత్ నగర్‌లోని స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ కార్యాలయంలో రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జర్నలిస్టులకు ఈ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు అందజేస్తామని, ఇందులో ప్రభుత్వానికి ఎలాంటి రెండో ఆలోచన లేదని స్పష్టం చేశారు. ఒకవేళ కార్డు పొందిన తర్వాత ఎవరైనా సంస్థ మారితే, ఆ సమాచారాన్ని అధికారులకు తెలియజేస్తే వారి కార్డులను తొలగించబోమని భరోసా ఇచ్చారు. గత ప్రభుత్వ హయాంలో అక్రిడిటేషన్ల సంఖ్య 32 వేల నుండి 35 వేల మధ్య ఉండేదని, తమ ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన జీవోల వల్ల సుమారు 46 వేల మందికి లబ్ది చేకూరుతుందని తెలిపారు. ఇప్పటికే రాష్ట్ర స్థాయి కార్డుల్లో 2500 మందికి క్లియరెన్స్ ఇచ్చామని, జిల్లా స్థాయి కార్డుల మంజూరుపై అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశామని చెప్పారు. రాబోయే 15 రోజుల్లో అర్హులందరికీ కార్డుల మంజూరు పూర్తి చేస్తామని మంత్రి ప్రకటించారు. కొత్త దరఖాస్తులకు ఒక గడువు నిర్ణయించాల్సిన అవసరం ఉందని మంత్రి అభిప్రాయపడ్డారు. ఖచ్చితమైన సంఖ్య తెలిస్తే, దాని ఆధారంగా జర్నలిస్టుల కోసం మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేసేందుకు ప్రభుత్వం సానుకూల నిర్ణయాలు తీసుకుంటుందని పేర్కొన్నారు. పాత కార్డుల గడువు ముగియడంతో, యుద్ధ ప్రాతిపదికన కొత్త కార్డుల జారీని పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉందని ఈ సందర్భంగా ఆయన పునరుద్ఘాటించారు.

# సర్ ప్రక్రియపై అప్రమత్తంగా ఉండాలి

## పార్టీ శ్రేణులను హెచ్చరించిన సజ్జల

అమరావతి: ఓటర్ల జాబితా సవరణపై అప్రమత్తంగా ఉండాలని వైసీపీ స్టేట్ కో ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని మరింత జాగ్రత్తగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని సూచించారు. తాడేపల్లి వైసీపీ కేంద్ర కార్యాలయంలో ఎస్ఐఆర్ పై సమావేశం నిర్వహించారు. ఈ భేటీకి ముఖ్య అతిథిగా పార్టీ రాష్ట్ర కో ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణా రెడ్డి, ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి, పార్టీ ఐటీ, సోషల్ మీడియా, బూత్ కమిటీలకు సంబంధించి అధ్యక్షులు, పలు జిల్లాల ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సజ్జల మాట్లాడుతూ.. ఎస్ఐఆర్ పేరుతో అధికార పక్షం చేసే అవకతవకలు, అక్రమాలను అడ్డుకోవాలని సూచించారు. పార్టీ ఓట్లు తొలగించకుండా చూడాల్సిన అవసరం ఉందన్నారు. బూత్ కమిటీలు చేయబోయే పని చాలా కీలకమన్నారు. ఇటీవల సాంకేతిక పరిజ్ఞానం చాలా పెరిగిందన్నారు. అదే టెక్నాలజీ మోసం చేయడానికి కూడా వినియోగపడుతుందని వెల్లడించారు. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని, మనం చాలా అప్రమత్తంగా పని చేయాల్సి ఉంటుందని వెల్లడించింది. ఓట్లు తీసివేయకుండా, అక్రమ ఓట్లు చేర్చకుండా చాలా జాగ్రత్త పడాల్సి ఉంటుంది.

GHMC
hmda Growing Global
TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com



SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
GHMC, HMDA, DTCP, TS-bpass, Layout, Building Permissions
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ మిర్రర్

# ఎడిటోరియల్

4 శుక్రవారం 1-5-2026

# టీఅమ్ స్పిరిట్‌తోనే అవార్డె సాధించా


### మనమంతా కలసికట్టుగా పనిచేస్తే అద్భుతాలు

### 'డిన్నర్ విత్ ది రియల్ విన్నర్స్' కార్యక్రమంలో బాబు



అమరావతి,ఏప్రిల్: టీమ్ ఏపీ కృషితోనే బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్-2025 అవార్డు వచ్చిందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. మంత్రులు, అధికారులు, ఉద్యోగులే రియల్ విన్నర్స్ అని పేర్కొన్నారు. భవిష్యత్ లక్ష్యాలపై సీఎం అధికారులకు దిశానిర్దేశం చేశారు. రాష్ట్ర అభివృద్ధి వ్యూహాలపై మంత్రులు, అధికారులతో సీఎం చర్చించారు. విభజన నుంచి అభివృద్ధి వరకు ఈ సమావేశంలో కీలక చర్చలు జరిగాయి. గురువారం బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్-2025 అవార్డు సీఎంకు వచ్చినందుకు మంత్రులు, సీఎస్, డీజీపీ, సెక్రటరీలు, హెచ్వోడీలకు ఆత్మీయ విందు సమావేశం ఏర్పాటు చేశారు. వివిధ శాఖల్లో చక్కటి పనితీరు కనబరచిన జిల్లా, మండల స్థాయి ఉద్యోగులనూ విందుకు సీఎం ఆహ్వానించారు. 'డిన్నర్ విత్ ది రియల్ విన్నర్స్' అనే పేరుతో సీఎం ఆత్మీయ విందు ఇచ్చారు. డిన్నర్ కంటే ముందు మంత్రులు, వివిధ శాఖల ఉన్నతాధికారులతో సీఎం సమావేశమయ్యారు. ఈ సమావేశం ప్రారంభం కాగానే చప్పట్లతో సీఎం చంద్రబాబుకు మంత్రులు, అధికారులు, ఉద్యోగులు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమానికి సమన్వయ కర్తగా మంత్రి పయ్యావుల కేశవ్ వ్యవహరించారు. ఈ విందుకు మంత్రులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు. రాష్ట్ర విభజన, వైసీపీ హయాంలో జరిగిన పరిణామాలను ఈ సమావేశంలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ వివరించారు. సీఎం చంద్రబాబు డీఎన్ఏలోనే సంస్కరణలు ఉన్నాయని పయ్యావుల వ్యాఖ్యానించారు. విద్యుత్, ఓపెన్ స్కై పాలసీ, టెలికాం రంగం, ఐటీ, డ్రిప్ ఇరిగేషన్, పీపీపీ వంటి రంగాల్లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్నప్పుడే సంస్కరణలు తీసుకువచ్చారని పయ్యావుల ప్రస్తావించారు. రానున్న రోజుల్లో ప్రభుత్వ పరంగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, చేరుకోవాల్సిన లక్ష్యాలు, అనుసరించాల్సిన వ్యూహాలు, విధానాలపై ఈ సమావేశంలో సీఎం చర్చించారు. డిన్నర్ విత్ రియల్ విన్నర్స్ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పనితీరును మంత్రి నారా లోకేశ్ వివరించారు. ప్రభుత్వంలో ఒక నిర్ణయం తీసుకున్న తర్వాత దాన్ని అమలు చేసేందుకు మంత్రులు, అధికారుల వెంటపడి టాస్క్ పూర్తి చేయించే బాధ్యతలను సీఎం తీసుకుంటారని చెప్పుకొచ్చారు. పరిపాలనలోనూ, రాజకీయాల్లోనూ ఎలాంటి ఇగోలకు పోకుండా పనిచేసే వ్యక్తి చంద్రబాబు అని వ్యాఖ్యానించారు. పెట్టుబడులను తీసుకువచ్చే విషయంలో, పారిశ్రామిక వేత్తలను కలిసే విషయంలో ఇగోలను పక్కన పెట్టి టీమ్ స్ఫూర్తితో పని చేస్తున్నామని లోకేశ్ తెలిపారు. సీఎం చంద్రబాబు చాలా సందర్భాల్లో 1995-1999 పాలన గురించి చెబుతారని... ఇకపై 2024-29 పాలన గురించి చెప్పుకునేలా తాము పనిచేస్తామని పేర్కొన్నారు. మంత్రులు, అధికారులు ఒక టీంగా పనిచేసి లక్ష్యాలను సాధించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. లక్ష్యాన్ని చేరుకున్న ప్రతీసారి మంత్రులకు సీఎం మరో కొత్త లక్ష్యాన్ని నిర్దేశిస్తారని మంత్రి నారా లోకేశ్ వ్యాఖ్యానించారు. రీసెర్చ్ సెంటర్లుగా యూనివర్సిటీలు పనిచేస్తాయని మంత్రి లోకేశ్ వివరించారు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా కోర్సులు తీసుకువస్తామని తెలిపారు. టెక్నాలజీ కాంపిటెన్సీ వచ్చేలా విద్యార్థులకు శిక్షణ ఇప్పిస్తామని చెప్పుకొచ్చారు. రాష్ట్ర యువతకు అంతర్జాతీయస్థాయిలో అత్యుత్తమ నైపుణ్యాలు నేర్పిస్తామని వెల్లడించారు. ఉద్యోగాల కల్పనపై సమీకృత పోర్టల్ ద్వారా సమాచారం అందజేస్తామని అన్నారు.

మన దేశంలో ఏదైనా శుభకార్యం జరిగినా లేదా పది మంది కలిసినా, అక్కడ వినిపించే అత్యంత సాధారణ ఫిర్యాదు మోకాళ్లు నొప్పిగా ఉన్నాయి అని. ఒకప్పుడు ఇది కేవలం అరవై ఏళ్లు దాటిన వృద్ధుల సమస్యగా మాత్రమే ఉండేది. కానీ నేడు పరిస్థితి తలకిందులైంది. 30 ఏళ్ల సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ దగ్గర నుండి 70 ఏళ్ల అవ్వ వరకు అందరూ మోకాళ్ల నొప్పులతో సతమతమవుతున్నారు.మెట్లెక్కలేక, కింద కూర్చోలేక, కనీసం హాయిగా నడవలేక ఈ సమస్య ఎందరినో మానసిక వేదనకు గురి చేస్తోంది.



# వయసుతో సంబంధం లేని మోకాళ్ల నొప్పులు

వయసైపోతోంది కదా, నొప్పులు రాక ఏమొస్తాయి? అని చాలామంది దీనిని వదిలేస్తారు. కానీ, నిజం ఏమిటంటే మోకాళ్ల నొప్పి అనేది కేవలం వయసుకు సంబంధించినది మాత్రమే కాదు, అది మన జీవనశైలికి ఒక ప్రతిబింబం.మన శరీరం కదలడానికి మోకాలు అత్యంత కీలకమైన కీలు. దీని సంక్లిష్టతను అర్థం చేసుకుంటేనే నొప్పి ఎందుకు వస్తుందో తెలుస్తుంది. మోకాలి కీలు ప్రధానంగా మూడు ఎముకల కలయిక.ఫీమర్ (ఖీవఎబతీ) తొడ ఎముక.టిబియా (Tibia) పిక్క ఎముక.పటెల్లా (Patella) మోకాటి చిప్ప లేదా మూత. ఈ ఎముకలు ఒకదానికొకటి రాసుకోకుండా వాటి చివరన 'కార్టిలేజ్' (ఝుతీఅశ్రీఖస్త్రవ) అనే మెత్తటి పొర ఉంటుంది. ఇది ఒక షాక్ అబ్జార్బర్‌లా పనిచేస్తుంది. దీనితో పాటు ఎముకలను పట్టి ఉంచే లిగమెంట్లు, కండరాలను ఎముకలతో కలిపే టెండన్లు, కీలులో ద్రవ రూపంలో ఉండే 'సైనోవియల్ ఫ్లూయిడ్' అన్నీ కలిపి ఒక అద్భుతమైన యంత్రంలా మోకాలిని పనిచేయిస్తాయి. ఈ యంత్రంలో ఏ చిన్న భాగం దెబ్బతిన్నా అది నొప్పికి దారితీస్తుంది.కేవలం వయసు పెరగడం (ూర్వశ్ఖితీస్త్రతీఱఅం) వల్ల వచ్చే మార్పులే కాకుండా, ఆధునిక కాలంలో మరికొన్ని ప్రధాన కారణాలు మోకాళ్ల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్నాయి.మోకాళ్ల నొప్పులకు ప్రధాన శత్రువు అధిక బరువు. మన శరీర బరువులో ప్రతి ఒక కిలో పెరిగితే, నడిచేటప్పుడు మోకాళ్లపై పడే ఒత్తిడి దాదాపు 4 నుండి 6 కిలోల వరకు అదనంగా ఉంటుంది. అంటే మీరు 5 కిలోల బరువు పెరిగితే, మీ మోకాళ్లు 20-30 కిలోల అదనపు భారాన్ని మోస్తున్నాయని అర్థం. కాలక్రమేణా ఈ ఒత్తిడి వల్ల కార్టిలేజ్ త్వరగా అరిగిపోతుంది.కండరాలు బలహీనంగా ఉంటే, శరీర బరువు అంతా నేరుగా కీళ్లపై పడుతుంది. ముఖ్యంగా క్వాడ్రిసెప్స్ (తొడ ముందు భాగం), హ్యామ్‌స్ట్రింగ్స్ (తొడ వెనుక భాగం) కండరాలు బలంగా ఉన్నప్పుడే అవి మోకాలికి రక్షణ కవచంలా పనిచేస్తాయి. శారీరక శ్రమ లేని వారిలో ఈ కండరాలు క్షీణించి, కీళ్లు త్వరగా దెబ్బతింటాయి.

నేటి కాలంలో యువకులు జిమ్‌లలో చేసే తప్పుడు వ్యాయామాలు లేదా క్రీడల్లో అకస్మాత్తుగా మలుపులు తిరగడం వల్ల ఏసీఎల్ (ACL) వంటి లిగమెంట్లు చిరిగిపోతుంటాయి. వీటిని సకాలంలో గుర్తించకపోతే భవిష్యత్తులో అది తీవ్రమైన ఆర్థ్రయిటిస్‌కు దారితీస్తుంది.ఎముకల బలానికి కాల్షియం ఎంత అవసరమో, ఆ కాల్షియం శరీరం గ్రహించడానికి విటమిన్-డి అంత అవసరం.

దీనిని 'యంగ్ ఆర్థ్రయిటిస్' అని పిలుస్తున్నారు.

> ప్రస్తుతం చాలామంది ఏసీ గదుల్లో ఉండటం వల్ల సూర్యరశ్మి సోకక విటమిన్-డి లోపంతో బాధపడుతున్నారు. ఇది ఎముకలు మెత్తబడటానికి (Osteomalacia) కారణమవుతోంది.రుమాటాయిడ్ ఆర్థ్రయిటిస్ ఇది శరీర రోగ నిరోధక శక్తి తన స్వంత కణజాలంపై దాడి చేసే స్థితి. ఇది వయసుతో సంబంధం లేకుండా రావచ్చు.గౌట్ (Gout) రక్తంలో యూరిక్ యాసిడ్ స్థాయిలు పెరిగినప్పుడు అవి స్ఫటికాలుగా మారి కీళ్లలో చేరుతాయి. ఇది తీవ్రమైన నొప్పిని కలిగిస్తుంది.2024-2025 గణాంకాల ప్రకారం, భారతదేశంలో 30 నుండి 40 ఏళ్ల మధ్య వయసు గల వారిలో మోకాళ్ల సమస్యలు సుమారు 40% మేర పెరిగాయి.

దీనికి కారణాలు చాలా స్పష్టంగా ఉన్నాయి. సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు గంటల తరబడి కదలకుండా కూర్చోవడం వల్ల మోకాలి కీలులో ద్రవం సక్రమంగా ప్రవహించదు.హై హీల్స్ వాడటం లేదా ఫ్లాట్ పాదాలకు సరిపోని చెప్పులు ధరించడం వల్ల శరీర అమరిక దెబ్బతిని మోకాళ్లపై ఒత్తిడి పెరుగుతుంది. పోషకాలు లేని ఆహారం కండరాల పెరుగుదలకు ఆటంకం కలిగిస్తోంది.మోకాళ్ల నొప్పులు రాకముందే జాగ్రత్త పడటం ఉత్తమం. వచ్చిన తర్వాత కూడా కొన్ని మార్పులతో దాని తీవ్రతను తగ్గించవచ్చు.మీ బిఎమ్ఐ (BMI) ని సాధారణ స్థితిలో ఉంచుకోవడమే మీరు మీ మోకాళ్లకు ఇచ్చే అతిపెద్ద బహుమతి. కేవలం 5 కిలోల బరువు తగ్గినా మోకాళ్ల నొప్పి 50% తగ్గే అవకాశం ఉందని పరిశోధనలు చెబుతున్నాయ రోజుకు 30 నిమిషాల నడక కీళ్లకు గ్రీజులా పనిచేస్తుంది. ఇవి లో-ఇంపాక్ట్ వ్యాయామాలు. అంటే మోకాలిపై ఒత్తిడి పడకుండా కండరాలు బలపడతాయి.వీరభద్రాసనం, త్రికోణాసనం వంటివి కీళ్ల ఫ్లెక్సిబిలిటీని పెంచుతాయి.మనం ఎక్కువగా తినవలసిన ఆహారాలు పన్నీర్, రాగులు, నువ్వులు. చేపలు, వాల్‌నట్స్, ఫ్లాక్స్ సీడ్స్ (అవిసె గింజలు) వాపును తగ్గిస్తాయి.పండ్లు, ఆకుకూరలు ఎక్కువగా తీసుకోవాలి.నొప్పి వచ్చినప్పుడు వెంటనే ఆందోళన చెందక్కర్లేదు, కానీ ఈ క్రింది లక్షణాలు ఉంటే మాత్రం నిర్లక్ష్యం చేయవద్దు.మోకాలు బాగా వాపు రావడం మరియు ఎర్రబడటం.కీలు దగ్గర వేడిగా అనిపించడం. నడిచేటప్పుడు లేదా కదిలేటప్పుడు మోకాలిలో 'కటకట' మనే శబ్దాలు రావడం (జతీవజూఱబం).నొప్పి వల్ల కాలు పూర్తిగా చాపలేకపోవడం లేదా మడవలేకపోవడం.జ్వరం రావడంతో పాటు కీళ్ల నొప్పులు ఉండటం.ఆధునిక వైద్యంలో ఇప్పుడు ఎన్నో మార్గాలు ఉన్నాయి. ఫిజియోథెరపీ ద్వారా కండరాలను బలోపేతం చేయవచ్చు. తీవ్రమైన స్థితిలో ఉంటే 'నీ రీప్లేస్‌మెంట్' (ఖఅవవ =వజూశ్రీఖఎవఎవత్) శస్త్రచికిత్స ద్వారా తిరిగి సాధారణ జీవితాన్ని గడపవచ్చు.మన వంటింట్లోనే మోకాళ్ల ఆరోగ్యానికి కావలసిన ఔషధాలు ఉన్నాయి.పసుపు ఇందులో ఉండే 'కర్కుమిన్' అద్భుతమైన యాంటీ-ఇన్‌ఫ్లమేటరీగా పనిచేస్తుంది. రాత్రిపూట పసుపు పాలు తాగడం వల్ల నొప్పులు తగ్గుతాయి.అల్లం మరియు వెల్లుల్లి ,ఇవి శరీరంలో వాపును తగ్గించడంలో తోడ్పడతాయి.మసాజ్ నువ్వుల నూనె లేదా ఆముదంతో మోకాళ్లను మెల్లగా మర్దన చేయడం వల్ల రక్త ప్రసరణ మెరుగుపడుతుంది.మోకాళ్ల నొప్పులు అనేవి మన జీవన ప్రయాణంలో వేగం తగ్గించే అడ్డంకులు మాత్రమే, ప్రయాణాన్ని ఆపేసేవి కావు. వయసు మీద పడటం అనేది ప్రకృతి నియమం, కానీ అకాలంగా ముసలితనం రావడం మన అలవాట్ల లోపం. ఈ రోజు నుండే సరైన ఆహారం, క్రమబద్ధమైన వ్యాయామం, బరువు నియంత్రణ పాటిస్తే మీ మోకాళ్లు మీ జీవితాంతం మీకు తోడుగా ఉంటాయి.గుర్తుంచుకోండి, కదిలే కీలు ఆరోగ్యంగా ఉంటుంది, కదలని కీలు త్వరగా తుప్పు పడుతుంది. కాబట్టి చురుగ్గా ఉండండి, ఆరోగ్యంగా ఉండండి!



డా .సూర్యదేవర రామకృష్ణ ,
9490754169

# సీతారాం ఆత్మహత్యలో చీకటి కోణం

### భార్య అక్రమ సంబంధాలతో తీవ్ర మనోవేదన

### తట్టుకోలేక ఆత్మహత్యకు పాల్పడ్డ టెక్కీ

### సూసైడ్ నోట్ ఆధారంగా వివరాలు వెల్లడి

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** రాష్ట్రంలో ఈ ఏడాది ఫిబ్రవరిలో కలకలం సృష్టించిన టెకీ సీతారాం ఆత్మహత్య కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఈ కేసులో సీతారాం రాసిన 19 పేజీల సూసైడ్ నోట్ బయటకు రావడంతో ఆత్మహత్యకు గల కారణాలు తెలిశాయి. భార్య ఇతరులతో శారీరక సంబంధాలతో విసిగిపోయి సీతారాం ఆత్మహత్య చేసుకున్నట్టు నోట్ ద్వారా వెల్లడించాడు. తను వద్దని చెప్పినా వినలేదని సీతారాం పేర్కొన్నాడు. ఏపీలోని మార్కాపురానికి చెందిన సీతారాం, నంద్యాలకు చెందిన రేణుకకు 2018లో వివాహమైంది. వీరికి ఇద్దరు పిల్లలు. సీతారాం సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పని చేస్తున్నాడు. సీతారాం కుటుంబం బాచుపల్లిలో స్థిరపడింది. అయితే రేణుక తన భర్తకు తెలియకుండా ముగ్గురితో అక్రమ సంబంధం పెట్టుకొని, ప్రైవేట్ వీడియోలు తీసుకుంది. ఆ దారుణాలు చూడలేక భర్త సీతారం హుస్సేన్ సాగర్‌లో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. భర్తకు తెలియకుండా ముగ్గురితో అక్రమ సంబంధం పెట్టుకున్న రేణుక రమణారెడ్డి అనే వ్యక్తితో కలిసినప్పుడు ప్రైవేట్ వీడియోలు తీసుకుంది. ఆ వీడియోలను రమణారెడ్డి ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేయగా.. తన భార్య నిజ స్వరూపం తెలిసిన సీతారాం ఫిబ్రవరి నెలలో 19 పేజీల సూసైడ్ లేఖ రాసి హుస్సేన్ సాగర్‌లో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు.సూసైడ్ లేఖలో నా భార్య రేణుకకు ఏలోటు రాకుండా చూసుకున్నా.. కానీ ఆమె ఏడాదిన్నరలోనే ముగ్గురితో అక్రమంగా శారీరక సంబంధం పెట్టుకుంది. అంతేకాకుండా



ప్రైవేట్ వీడియోలను రికార్డు చేసుకోగా.. ఓ లవర్ దానిని ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేశాడు. ఆ దారుణాలను చూసి నేను ఎలా తట్టుకోగలగాలి.. అసలు రేణుకకు ఏం కావాలి. ప్రేమనా లేక శృంగారమా..? నా భార్యకు ఏలోటు రాకుండా చూసుకున్నా.. కానీ ఆమె నాకు నమ్మక ద్రోహం చేసింది అంటూ తన ఆవేదన తెలుపుతూ బలవన్మరణానికి పాల్పడ్డాడు. సూసైడ్ నోట్ ఆధారంగా దర్యాప్తు జరిపి రేణుకతోపాటు ఆమె ఇద్దరు లవర్స్ రమణారెడ్డి, శ్రవణ్ లను పోలీసులు అరెస్ట్ చేశారు. రేణుక నమ్మకద్రోహం వల్ల నెలకు రూ.2 లక్షలు సంపాదించే సీతారాం ప్రాణాలు పోగొట్టుకున్నాడని, ఇద్దరు పిల్లలు అనాథలు అయ్యారని కుటుంబసభ్యుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# ప్రేమ తగ్గలేదు..."భావాలే నిశ్శబ్దమయ్యాయి"

**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** రిలేషన్‌షిప్ మొదట్లో ఉన్నంతగా చివర్లో ఉండకపోవడానికి అసలు కారణం ప్రేమ తగ్గిపోవడం కాదు భావాలు చనిపోవడం,మొదట్లో ఒకరిని చూడగానే గుండెలో తాకిడి ఉంటుంది.వారి పేరు వినగానే చిరునవ్వు వస్తుంది.

చెయ్యి తాకితే శరీరం మొత్తం ఒక మత్తు పరిగెడుతుంది.వాళ్లతో మాట్లాడితే రోజు మొత్తం వెలుగుగా అనిపిస్తుంది. అది ప్రేమ యొక్క జీవం. అది ఓ ఎమోషన్. కానీ చాలా సంబంధాల్లో కాలంతో ఆ భావాలను కాపాడరు.వాటి స్థానంలో ప్రశ్నలు వస్తాయి.

ఎక్కడ ఉన్నావు?


ఎందుకు కాల్ చేయలేదు?

నువ్వు మారిపోయావు.

నన్ను ప్రేమిస్తే ఇలా చెయ్యాలి.

నాకిష్టమున్నట్టు నడుచుకోవాలి అని ఆదేశాలు, అక్కడినుంచి ప్రేమ నెమ్మదిగా ఊపిరాడక చనిపోతుంది. ఎందుకంటే ప్రేమను చాలా మంది అనుభూతిగా కాదు హక్కుగా చూస్తారు. బాధ్యత గా కాదు బంధీ గా చూస్తారు సహచర్యంగా కాదు నియంత్రణగా చూస్తారు. వాళ్లకు దగ్గరగా ఉండాలి అనిపిస్తుంది, కానీ హృదయానికి దగ్గర కావాలి అనిపించదు. వాళ్లు 24 గంటలు పక్కనే ఉండమంటారు, కానీ ఒక క్షణం నిజంగా మన మనసు వినరు. అందుకే మొదట్లో కళ్లలో కనిపించిన మెరుపు తర్వాత మాయమవుతుంది.

ఎందుకంటే ఆ మెరుపు ప్రేమతో వచ్చింది, కానీ తర్వాత అహంకారం వలన మెరుపు చని పోతుంది. నిజమైన ప్రేమలో మాత్రం ఇలా కాదు. కాలం గడిచేకొద్దీ మాటలు తగ్గినా భావం పెరుగుతుంది.




చూపులు తగ్గినా నమ్మకం పెరుగుతుంది. ఉత్సాహం నిశ్శబ్దమవుతుంది కానీ అనుబంధం తోడుగా మారుతుంది. ప్రేమ నిలవాలంటే రోజూ నువ్వు నాకు మాత్రమే సొంతం అనాల్సిన పని లేదు. ఒక్కోసారి నువ్వు సంతోషంగా ఉంటే చాలు అంటే చాలు, ఎమోషన్ లేని ప్రేమ ఒక ఖాళీ ఇల్లు.

ఎమోషన్ ఉన్న ప్రేమ ఇద్దరూ ఉన్న ఆలయం.

- తులసి నగేష్, క్రైమ్ మిర్రర్

# తెలంగాణ పోలీస్ అకాడమీలో డీజీపీ బి.శివధర్‌రెడ్డి పదవీ విరమణ, వీడ్కోలు సమావేశం







**గండిపేట(క్రైం మిర్రర్):** ఆర్‌బీవీఆర్ఆర్ తెలంగాణ పోలీస్ అకాడమీ పరేడ్ మైదానం ఒక గౌరవప్రదమైన, భావోద్వేగపూరిత క్షణానికి వేదికగా నిలిచింది. సైనిక అడుగుల సవ్యమైన నడక, ఆదేశాల క్రమ శిక్షణ మధ్య, తెలంగాణ పోలీసులు తమ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ బి.శివధర్‌రెడ్డికి వీడ్కోలు పలికారు. ఇది మూడు దశాబ్దాలకు పైగా సాగిన ఆయన విశిష్ట సేవా జీవితానికి ముగింపు సూచించింది. ఈ ఫేర్‌వెల్ పరేడ్‌ను టిజిపిఏ డైరెక్టర్ అభిలాషా బిష్ట్ పర్యవేక్షనలో నిర్వహించగా మనస్ భట్ కమాండ్ చేశారు. తెలంగాణ స్పెషల్ పోలీస్ బెటాలియన్లు, సైబరాబాద్ కమిషనరేట్లు, అలాగే ఒక మౌంటెడ్ కంపెనీకి చెందిన పది కంటిజెంట్లు ఇందులో పాల్గొన్నారు. అలాగే ఒక మౌంటెడ్ కంపెనీకి చెందిన పది కంటిజెంట్లు ఇందులో పాల్గొన్నారు. వారి ప్రదర్శన కేవలం వేడుకకే పరిమితం కాకుండా, పోలీస్ దళంలోని క్రమ శిక్షణ, ఐక్యతను ప్రతిబింబించింది. ఈ కార్యక్రమానికి ఉన్నతాధికారులు, సేవలో ఉన్న, రిటైర్డ్ అధికారులు, శిక్షణార్థులు, కుటుంబ సభ్యులు హాజరైయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీజీపీ(హెచ్‌వోపిఎఫ్) డిజిగ్నేట్ సి.వి.ఆనంద్ హజరైయ్యారు. ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం పోలీసింగ్‌లో జరిగిన పరిణామాలను ప్రతిబింబించే సేవా ప్రయాణానికి గౌరవ నివాళి అర్పించడం. ఎడమవాద అతి తీవ్రవాదం(ఎల్‌డబ్ల్యుఈ) వంటి సవాళ్ల నుంచి నేటి సాంకేతిక ఆధారిత సమస్యల వరకు ఆయన సేవలు పోలీస్ రంగంలో మారుతున్న అవసరాలను చూపించాయి. విశాఖపట్నం, నల్గొండ వంటి నక్సలైట్ల వ్యతిరేక చర్యల్లో కీలక పాత్ర పోషించారన్నారు. ఈ చర్యలు ఆంధ్రప్రదేశ్--తెలంగాణ మోడల్‌గా ప్రసిద్ధి పొందిన విధానంలో భాగం. ఖచ్చితమైన ఇంటెలిజెన్స్, సమన్వయంతో కూడిన చర్యల వల్ల ఈ మోడల్ జాతీయస్థాయిలో గుర్తింపు పొందిందన్నారు. ఈ వ్యవస్థ బలోపేతం చేయడంలో ఆయన పాత్ర ముఖ్యమైనదని అన్నారు. కాలానుగుణంగా పోలీసింగ్ విధానం కూడా మారిందన్నారు. శిక్షణపై మాత్రమే ఆధారపడిన వ్యవస్థ, ఇప్పుడు నివారణ, స్పందన, ప్రజల విశ్వాసంపై దష్టి పెట్టే విధంగా మారిందన్నారు. సైబర్ క్రై మ్, మత్తు పదార్థాల నెట్వర్కులు, పట్టణ సమస్యలు, వాతావరణ సంబంధిత ప్రమాదాలు వంటి కొత్త సవాళ్లు పోలీసింగ్‌లో కొత్త విధానాలను అవసరం చేస్తున్నాయన్నారు. తెలంగాణలో ఈ మార్పు పలు ఆధునిక కార్యక్రమాల ద్వారా కనిపిస్తుందన్నారు. షీ టీమ్స్ మహిళల భద్రతలో కొత్త మార్గాలను ఏర్పరచాయన్నారు. సైబర్ క్రై మ్ దర్యాప్తు సామర్థ్యాల విస్తరణ, ఫోరెన్సిక్ టూల్స్ వినియోగం ద్వారా డిజిటల్ రంగంలో ముందడుగు పడిందన్నారు. హాక్ ఐ వంటి ప్లాట్ ఫార్మ్‌లు ప్రజలతో అనుసంధానాన్ని బలోపేతం చేశాయన్నారు. కత్రిమ మేధస్సు(ఏఐ), డేటా విశ్లేణ, సమగ్ర కమాండ్ అండ్ కంట్రోల్ వ్యవస్థల వినియోగం ద్వారా పోలీసింగ్ మరింత సమర్థవంతంగా మారుతుందన్నారు. ఇప్పుడు స్పందన మాత్రమే కాకుండా ముందస్తు అంచనా కీలకంగా మారిందన్నారు. వీడ్కోలు పొందిన బి.శివధర్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం వంటి కాలాల్లో కఠినమైన అమలు విధానాల నుంచి ప్రజా కేంద్రిత విధానాలకు మార్పు జరిగినట్లు తెలిపారు. సహచరులు, గురువులు, కుటుంబ సభ్యుల సహకారం తన విజయానికి కారణమని పేర్కొన్నారు. ఫ్యూచర్ రెడీ పోలీసింగ్‌థ అనే థీమ్‌తో నిర్వహించిన తెలంగాణ పోలీస్ ఆఫీసర్స్ రిట్రీట్--2026 కార్యక్రమాలను కూడా ఆయన ప్రస్తావించారు. వీర తెలంగాణ నిర్మాణంలో నైతిక విలువలు, సేవాభావం ముఖ్యమని తెలిపారు. యువ అధికారులకు ఆయన ఇచ్చిన సందేశం స్పష్టమైనదని అన్నారు. నిజాయితీతో నాయకత్వం వహించండి, మీ బందాన్ని ప్రోత్సహించండి, అధికారాన్ని సహనుభూతితో వినియోగించండి అన్నారు. సి.వి.ఆనంద్ హాజరు నాయకత్వంలో నిరంతరత్వాన్ని సూచించిందన్నారు. ఇటువంటి మార్పులు సంస్థ బలాన్ని ప్రతిభింబిసా _యన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# యువతతోనే పార్టీ బలోపేతం

## గ్రామ స్థాయికి విస్తరణపై అజారుద్దీన్ దృష్టి

**మిర్యాలగూడ క్రైమ్ మిర్రర్, ఏప్రిల్ 30:** నియోజకవర్గం, మండల, పట్టణ స్థాయిల్లో యువజన కాంగ్రెస్ కమిటీలను త్వరితగతిన పూర్తి చేయాలని యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు కొర్ర రాంసింగ్ నాయక్ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక రాజీవ్ భవన్‌లో మిర్యాలగూడ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ అజారుద్దీన్ ఆధ్వర్యంలో అసెంబ్లీ స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాంసింగ్ నాయక్ మాట్లాడుతూ...ప్రతి మండల, పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తప్పనిసరిగా పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలి. కార్యక్రమాలకు హాజరైన ప్రతిసారి 'విత్ ఐవైసీ' యాప్‌లో నమోదు చేసుకోవడం అలవాటు చేసుకోవాలి. అసెంబ్లీ, మండల, పట్టణ స్థాయిలో పెండింగ్‌లో ఉన్న కమిటీలను త్వరగా పూర్తి చేయాలి అని సూచించారు. అధ్యక్షుడు షేక్ అజారుద్దీన్ మాట్లాడుతూ... మిర్యాలగూడలో యువజన కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలి. యువతను పార్టీ వైపు ఆకర్షిస్తూ గ్రామస్థాయి వరకు సంస్థను విస్తరించాలి. నాయకులు అందరూ సమన్వయంతో పనిచేస్తేనే పార్టీకి బలం చేకూరుతుంది అని అన్నారు. సమావేశంలో యువజన కాంగ్రెస్ అసెంబ్లీ ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, పట్టణ అధ్యక్షుడు, మండల అధ్యక్షులు, వివిధ స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# ఫలితాలు విద్యార్థుల కష్టం, ఉపాధ్యాయుల అంకిత భావానికి నిదర్శనం

## పిఏసి చైర్మన్, శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ



**కూకట్ పల్లి, ఏప్రిల్ 30 (క్రైమ్ మిర్రర్) :** పదవ తరగతి ఫలితాలలో ఉత్తీర్ణత సాధించేందుకు విద్యార్థులు ఎంతో కష్టపడ్డారని, ఉపాధ్యాయుల అంకితభావానికి ఇది నిదర్శనం అని పిఏసి చైర్మన్, శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు. 10 వ తరగతి ఫలితాలలో శేరిలింగంపల్లి నియోజకవర్గం, వెంకటేశ్వర నగర్ డివిజన్ పాపిరెడ్డి నగర్ పరిసర ప్రాంతాలలో అగ్ర స్థానంలో విజయ దుందుబీ మోగించిన ప్రజ్ఞ హై స్కూల్ విద్యార్థిని గాండ్ల జ్యోత్మిక కు 600 మార్కులకు గాను 568 మార్కులు సాధించింది. ఈ సందర్భంగా జ్యోతిక శేరిలింగంపల్లి శాసన సభ్యులు, పీఏసీ చైర్మన్ అరెకేపూడి గాంధీ, 248 వెంకటేశ్వర నగర్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డితో కలిసి ఆశీర్వాదం అందించారు. ఈసందర్భంగా గాంధీ మాట్లాడుతూ ఆ అమ్మాయికి ఇది స్ఫూర్తితో ముందుకెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డితో పాటు ప్రజ్ఞ వైస్ ప్రిన్సిపాల్ ప్రీతమ్ యాదవ్, జ్యోత్మిక తండ్రి, రాము పాల్గొన్నారు.



# డబుల్ బెడ్‌రూమ్ లబ్ధిదారుల తొలగింపు దుర్మార్గం

## రాజకీయ కక్షతో పేదల హక్కుల హరింపు: బీఆర్ఎస్ నేతలు

మిర్యాలగూడ క్రైమ్ మిర్రర్, ఏప్రిల్ 30: గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పారదర్శకంగా లాటరీ విధానంలో ఎంపికైన డబుల్ బెడ్‌రూమ్ అర్హుల జాబితా నుంచి పేర్లు తొలగించడం దుర్మార్గమని మున్సిపల్ బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ ఎం.డి. ఇలియాస్ ఖాన్, సీనియర్ కౌన్సిలర్ పెద్ది శ్రీనివాస గౌడ్ ఆరోపించారు. రాజకీయ కక్షతో అర్హులైన పేదల హక్కులను కాజేయడం సమంజసం కాదని వారు అన్నారు. గురువారం వారు ఆర్డీఓ జి.వెంకటేశ్వర్లు, తహసీల్దార్ పి. వెంకటేశ్వర్లుకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, అధికార దుర్వినియోగంతో అమాయకుల జీవితాలతో ఆడుకోవడం ఆపాలని హెచ్చరించారు. తొలగించిన అర్హుల జాబితాను తక్షణమే పునరుద్ధరించాలని, రాజకీయ ప్రేరిత నిర్ణయాలపై విచారణ జరపాలని డిమాండ్ చేశారు. నిజమైన లబ్ధిదారులకు వెంటనే న్యాయం చేయాలని, పేదల ఇళ్లపై రాజకీయాలు మానుకోవాలని సూచించారు. న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు సందేషి అంజన్ రాజు, దీపిక విజయ్, గుడిసె జానకమ్మ దుర్గాప్రసాద్, లావుడి అరుణ సుధాకర్, మర్రి అంజిబాబు, తిరుమలగిరి వజ్రం, వడ్డేపల్లి శ్రీనివాస్, జన్నపాల సునీత కిరణ్, యర్రమల్ల దినేష్, పద్మశెట్టి లక్ష్మి కోటేశ్వరరావు, తిరంశెట్టి సీతా కోటేశ్వరరావు, గంగుల బిక్షం యాదవ్ తదితరులు పాల్గొన్నారు. వార్డుల ఇంచార్జ్‌లు భూక్య రాంబాబు, ఎక్కా స్వరూప, మనిదీప్, ప్రేమ్ కుమార్, దుర్గాప్రసాద్ కూడా హాజరయ్యారు.



# గ్రామ సమస్యల పరిష్కారానికి కృషి

## సర్పంచ్ సురకంటి లావణ్య మధుసూదన్ రెడ్డి

**నూతనకల్ (క్రైమ్ మిర్రర్):** గ్రామ ప్రజల సమస్యల పరిష్కారానికి తాను ఎల్లప్పుడూ కట్టుబడి ఉన్నానని పెదనెమిల గ్రామ సర్పంచ్ సురకంటి లావణ్య మధుసూదన్ రెడ్డి అన్నారు. గురువారం పెదనెమిల గ్రామంలో ఆర్థిక సంఘం నిధులు 10 లక్షలతో మురుగు కాల్వల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో తాగునీటి కొరత రాకుండా చర్యలు తీసుకున్నామని, దేశంలో వారిగా మురుగు కాల్వల ఏర్పాటు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు చెప్పారు. ప్రతి సమస్యను త్వరితగతిన పరిష్కరించేందుకు సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ప్రజా సమస్యలు దశలవారీగా పరిష్కరించేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించామని తెలిపారు. గ్రామ అభివృద్ధి కోసం ప్రజల సహకారం ఎంతో అవసరమని, అందరూ కలిసికట్టుగా పనిచేస్తేనే గ్రామాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్లగలమని సర్పంచ్ పేర్కొన్నారు. గ్రామంలో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచడం, విద్యా సౌకర్యాలను అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. ఈనాటి కార్యక్రమంలో గ్రామ పెద్దలు బాశనపెల్లి మల్లయ్య, ఉప సర్పంచ్ వల్లమల్ల నరేష్, పురం శ్రావణ్, చింతమళ్ళ నాగేష్, యాస సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


# ఘనంగా శ్రీశ్రీశ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి జయంతి

## పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన దొడ్ల వెంకటేష్ గౌడ్



**కూకట్ పల్లి, ఏప్రిల్ 30 (క్రైమ్ మిర్రర్) :** శ్రీశ్రీశ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి జయంతి సందర్భంగా అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని తులసి నగర్ కాలనీ లోని శ్రీ లీలాద్రి క్షేత్ర శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి కళ్యాణ మహోత్సవ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆలయ చైర్మన్ మాధవరం కాంతారావు ఆహ్వానం మేరకు డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ముఖ్యఅతిధిగా హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బి.వెంకటేష్ గౌడ్, పోశెట్టిగౌడ్, ఎస్.యాదగిరి, భక్తులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

క్రైమ్ మిర్రర్ తెలుగు వెబ్‌సైట్‌కు
కంటెంట్ రైటర్లు కావలెను
సీనియర్లకు మాత్రమే ప్రాధాన్యం



తెలుగులో న్యూస్, ఇన్వెస్టిగేటివ్ రిపోర్టింగ్, సోషల్ అప్‌డేట్స్ మరియు ఫీచర్ రైటింగ్‌లో ఆసక్తి ఉన్న వారికి మంచి అవకాశం.
క్రైమ్ మిర్రర్ తెలుగు డిజిటల్ మీడియా టీమ్ విస్తరణలో భాగంగా అనుభవజ్ఞులైన కంటెంట్ రైటర్లు (సీనియర్ జర్నలిస్టులు, సబ్ ఎడిటర్లు) అవసరం.
తెలుగు భాషపై పట్టు, వార్తా రచనా నైపుణ్యం ఉండాలి. రాజకీయ, క్రైమ్, సోషల్ ఇష్యూస్, ఫీల్డ్ రిపోర్టింగ్‌పై అనుభవం ఉంటే ప్రాధాన్యం.
న్యూస్ వెబ్‌సైట్, ప్రింట్, డిజిటల్ జర్నలిజంలో కనీసం 1 సంవత్సరాల అనుభవం తప్పనిసరి.
స్వతంత్రంగా వార్తలు సిద్ధం చేయగలగాలి, ఫ్యాక్ట్ చెక్ అవగాహన ఉండాలి.
సీనియర్ కంటెంట్ రైటర్స్, సబ్ ఎడిటర్ (డెస్క్ న్యూస్ ఎడిటింగ్), ఫీల్డ్ రిపోర్టర్, ప్రాంతీయ కవరేజ్ కోసం.
సీనియర్ జర్నలిస్టులు, డెస్క్ అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం ఇవ్వబడుతుంది.
ఫ్రీలాన్స్ లేదా పార్ట్‌టైమ్ ఆధారంగా కూడా అవకాశాలు అందుబాటులో ఉన్నాయి.
9393929595

# ఇప్పటికైనా మాకు న్యాయం చేయండి..

## పువ్వాడ ఉదయ్ నగర్ బాధితులు



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** అయ్యా.. ఇకనైనా మాకు న్యాయం చేయండి.. అంటూ.. పువ్వాడ ఉదయ్ నగర్ కు చెందిన బాధిత మహిళలు వేడుకుంటున్నారు. గతంలో పుష్కర కాలం క్రితం సాగర్ కాల్వ పైన గుడిసెలు వేసుకున్న తమను అక్కడి నుంచి తొలగించి కోయచెలక రెవెన్యూ సర్వే నంబర్ 192లో, పువ్వాడ ఉదయ్ నగర్ లో సుమారు 72 గజాల స్థలాన్ని ఆ నాటి అధికార యంత్రాంగం తమకు ప్లాటు ఇచ్చిందని బాధిత మహిళలు కాశబోయిన అలివేలు మంగ, ఓర్సు రంగమ్మ, బత్తుల సుభద్ర, బత్తుల నాగేంద్ర, జోగు భాగ్యమ్మలు తెలిపారు. మాలో కొంతమందికి 58 జీఓను అనుసరించి క్రమబద్ధీకరణ చేయగా మరి కొంత మందికి ఇందిరమ్మ పథకం క్రింద ఇళ్లు మంజూరు చేశారని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా తమలో కొందరు ఇంటి నిర్మాణాలు చేసుకోగా అందులో కొందరికి ఇంటి నెంబర్లు జారీ అయ్యాయని, మరి కొందరికి నిర్మాణంలోనే ఉన్నాయని చెప్పారు. తమ పక్కనే ఖాళీ జాగా ఉండగా రత్నకుమారి అనే మహిళ ఇది తన ప్రైవేటు స్థలం అని ప్రకటించగా రెవెన్యూ, పంచాయతీ, పోలీస్ వర్గాలు ఆ స్థలం ఆమెదంటూ.. సపోర్ట్ చేశారు. ఆ స్థలం పొందిన సదరు మహిళ తమ ప్లాట్లు కూడా కబ్జా చేసేందుకు తమ ప్లాట్లు కూడా ప్రైవేటు భూ భాగంలో ఉన్నాయని ఆమె నోటీసులు పంపించిందని ఆందోళన వ్యక్తం చేశారు. పువ్వాడ ఉదయ్ నగర్ వెలసిన నాటి నుంచి నేటి వరకు పువ్వాడ ఉదయ్ నగర్ లో భూ సంబంధిత వివాదాలే రాజ్యమేలుతున్నాయని ఆరోపించారు. అధికార పార్టీకి చెందిన ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, తమ లాంటి బాధితులు ఇంకో వైపు ఉన్నారని తెలిపారు. తమలో కొందరికి ఇప్పటి వరకు ఇంటి నెంబర్లు కేటాయించక పోవడం దారుణమని అదే విధంగా పూర్తయిన ఇళ్లకు ఫోటోలు తీసి నిధులు మంజూరు కాకుండా నిత్యం తమను పంచాయతీ కార్యాలయానికి కార్యదర్శి తిప్పుకుంటున్నాడని విమర్శించారు. పంచాయతీ కార్యదర్శి అడిగిన విధంగా తాము డబ్బులు సమర్పించక పోవడం వల్లనే ఈ దుస్థితి ఏర్పడిందని అన్నారు. ఇటీ వల తమపై అకారణంగా రత్నకుమారి అనే మహిళ పోలీస్ స్టేషన్ లో కేసు వేయడం జరిగిందని పేర్కొన్నారు. రత్నకుమారి కుమారుడు నిర్మాణ పనులు చేస్తున్న సమయంలో తాము అడ్డుకున్నట్లు ఆరోపిస్తూ.. రత్న కుమారి చేత కేసులు పెట్టారని వాపోయారు. ఆ నిర్మాణాల సమయంలో తాము ఈ అంశం కోర్టులో ఉండగా నిర్మాణాలు ఎందుకు చేస్తున్నారని ప్రశ్నించిన పాపానికి కేసులు ఎందుకు పెట్టారని అడిగినందుకే కసులు పెట్టారని ఆరోపించారు. రెవెన్యూ, పంచాయతీ అధికారులే కాకుండా పోలీసు అధికారులు సైతం తమకు అండగా ఉండకుండా రత్నకుమారికి మద్దతుగా నిలుస్తున్నారని ఆరోపించారు. అయ్యా.. ఇప్పటికైనా తమకు న్యాయం చేయాలని పువ్వాడ ఉదయ్ నగర్ కు చెందిన మహిళలు పేర్కొంటున్నారు.



## పద్మావతి కాలనీ అభివృద్ధికి కృషి

**హైదరాబాద్, ఏప్రిల్ 30:** బడంగ్‌పేట సర్కిల్ పరిధి బాలాపూర్ పద్మావతి కాలనీ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. కాలనీ అధ్యక్షుడిగా హైకోర్టు అడ్వకేట్ పి.రాజేందర్, ఉపాధ్యక్షుడిగా చెన్నారెడ్డి, జనరల్ సెక్రటరీగా బొడ్డు విశాల్, జాయింట్ సెక్రటరీలుగా కరుణాకర్, శ్రవణ్, ట్రెజరర్‌గా సాయికుమార్, మహిళా రిప్రజెంటేటివ్స్‌గా స్రవంతి, పూజ, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా శివ, నీమ్‌చంద్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ కాలనీలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామన్నారు. ప్రాధాన్య క్రమంలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధుల సాయంతో కాలనీని అభివృద్ధి చేస్తామన్నారు.

## ఎస్సీ రుణాలకు ఇంటర్వ్యూలు



**రామకృష్ణాపూర్ ఏప్రిల్ 30( క్రైమ్ మిర్రర్) :** ఎస్సీ కార్పొరేషన్ రుణాల మంజూరుకు లబ్ధిదారుల ఎంపికలో భాగంగా గురువారం క్యాథనపల్లి మున్సిపాలిటీ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులను అధికారులు వ్యక్తిగతంగా ఇంటర్వ్యూ చేసి అర్హతలను పరిశీలించారు. అభ్యర్థుల ఆర్థిక స్థితి, ప్రతిపాదిత వ్యాపార ప్రణాళికలు, రుణాల వినియోగంపై వివరాలు తెలుసుకుని పారదర్శకంగా ఎంపిక ప్రక్రియ చేపట్టారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఏ.మారుతి ప్రసాద్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రామకృష్ణాపూర్ బ్రాంచ్ మేనేజర్ డి.మహేష్, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ క్యాథనపల్లి బ్రాంచ్ మేనేజర్ డి. మనోహర్, ఫీల్డ్ ఆఫీసర్ టి.సుకన్య, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రామకృష్ణాపూర్ బ్రాంచ్ ఫీల్డ్ ఆఫీసర్ కె.సంతోష్ కుమార్, ఎస్సీ కార్పొరేషన్ జూనియర్ అసిస్టెంట్ ఏ. రమాకాంత్, మెప్మా టీఎంసీ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## 10వ తరగతి పరీక్షల్లో నారాయణ వివేకానంద నగర్ బ్రాంచ్ విజయ భేరి

### 100% ఫలితాలతో ఘన విజయం... అభినందించిన ఏజీఎం వేణుగోపాల్




కూకట్ పల్లి, ఏప్రిల్ 30 (క్రైమ్ మిర్రర్) : హైదరాబాద్, కూకట్ పల్లి నారాయణ విద్యా సంస్థ వివేకానంద నగర్ బ్రాంచ్‌లో ఈ విద్యా సంవత్సరానికి చెందిన 10వ తరగతి ఫలితాలు అద్భుత విజయాన్ని నమోదు చేశాయి. ఈ సంవత్సరం 100% ఉత్తీర్ణత సాధించడం సంస్థకు గర్వకారణంగా నిలిచింది. ఈ ఫలితాల్లో విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. మొదటి ర్యాంక్‌ను సిహెచ్. తణుషి 592/600 మార్కులతో సాధించగా, రెండవ ర్యాంక్‌ను ఎం. మనిష్ 590/600 మార్కులతో సాధించి ప్రతిభ చాటారు. మొత్తం 55 మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించగా, 580 పైగా మార్కులు 4 మంది విద్యార్థులు సాధించడం విశేషం. ఈ ఫలితాలు విద్యార్థుల కష్టపాటు, ఉపాధ్యాయుల అంకితభావానికి నిదర్శనం. ఈ సందర్భంగా ఏజీఎం వేణుగోపాల్ అందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఉపాధ్యాయుల కృషి, విద్యార్థుల శ్రమతో పాటు తల్లిదండ్రుల సహకారం కూడా ఈ విజయానికి ప్రధాన కారణమని పేర్కొన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ శ్వేత మేడం మాట్లాడుతూ, "మా విద్యార్థుల కష్టం, ఉపాధ్యాయుల అంకితభావం వల్ల ఈ అద్భుత ఫలితాలు సాధ్యమయ్యాయి. భవిష్యత్తులో కూడా ఇలాంటి విజయాలు కొనసాగిస్తూ, ఇంకా మెరుగైన ఫలితాల కోసం మా సంస్థ నిరంతరం కృషి చేస్తుంది" అని తెలిపారు.




# జేఎన్‌టీయూహెచ్‌లో క్రమశిక్షణ అమలులో లోపాలు

## సస్పెండ్ అయిన విద్యార్థులు యథేచ్ఛగా క్యాంపస్‌లో సంచారం .. పీహెచ్డీ స్కాలర్స్ పితాని సందీప్ గౌడ్, చల్లా రామకృష్ణ రెడ్డి

**కూకట్ పల్లి, ఏప్రిల్ 30 (క్రైమ్ మిర్రర్) :** ఝజవహర్‌లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీ హైదరాబాద్ లో క్రమశిక్షణ అమలులో తీవ్రమైన లోపాలు వెలుగులోకి వస్తున్నాయి. 23-04-2026న విడుదలైన అధికారిక సర్క్యులర్ ప్రకారం, 11-03-2026న వాలీబాల్ కోర్ట్ సమీపంలో జరిగిన గొడవలో పాల్గొన్న ఇద్దరు విద్యార్థులు బి. రాహుల్ నాయక్ (21011ౡ0405), 5వ సంవత్సరం ఐడీపీ (సిఇసి) జి. సాగర్ (24011ౡ0556), 2వ సంవత్సరం ఐడీపీ (సిఎస్సి)పై 6 నెలల పాటు సస్పెన్షన్ విధిస్తూ కఠిన చర్యలు తీసుకున్నారు. ఈ నిర్ణయం యాదృచ్ఛికంగా తీసుకోబడింది కాదు. 8 మంది సీనియర్ ప్రొఫెసర్లు, 4 సార్లు కమిటీ సమావేశాలు నిర్వహించి, పూర్తి స్థాయి విచారణ చేసి, రాహుల్, సాగర్ బీటెక్ 1 ఇయర్ విద్యార్థులను కొట్టారు అని తేల్చి, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు ఈ నిర్ణయం తీసుకున్నారు. అయితే, ఈ కమిటీ నిర్ణయాన్ని పూర్తిగా పట్టించుకోకుండా, సంబంధిత విద్యార్థులు ఇప్పటికీ హాస్టల్స్‌లోనే ఉండి, క్యాంపస్‌లో స్వేచ్ఛగా తిరుగుతూ, మునుపటిలాగే గొడవలకు పాల్పడుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇది యూనివర్సిటీ క్రమశిక్షణను దెబ్బతీసే చర్యగా విద్యార్థులు అభిప్రాయపడుతున్నారు. అధికారిక సస్పెన్షన్ ఆదేశాల స్పష్టమైన ఉల్లంఘన, హాస్టల్, క్యాంపస్ నియమావళి నిర్లక్ష్యం, యూనివర్సిటీ ప్రతిష్టకు భంగం, ఇతర విద్యార్థుల్లో భయాందోళన వాతావరణం నెలకొంది. విద్యార్థి లోకం అభిప్రాయం ప్రకారం, ఇలాంటి ఆదేశాలను పట్టించుకోని విద్యార్థులపై టీసీ (ట్రాన్స్ఫర్ సర్టిఫికెట్) ఇచ్చి యూనివర్సిటీ నుండి పూర్తిగా తొలగించాలని డిమాండ్ చేస్తున్నారు. అదే విధంగా, ఈ ఇద్దరు విద్యార్థులు హాస్టల్స్‌లోనే కొనసాగుతున్నందున, హాస్టల్ వార్డెన్లు, కేర్ టేకర్లు దీనికి బాధ్యత వహించాల్సి ఉంటుంది. వారిని తక్షణమే హాస్టల్ నుండి బయటకు పంపాలని విద్యార్థులు కోరుతున్నారు. యూనివర్సిటీ భద్రతా వ్యవస్థపై కూడా ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. శ్రీ కార్తికేయ సెక్యూరిటీ సర్వీసెస్ (ఎస్ కె ఎస్ ఎస్) ఈ ఇద్దరు విద్యార్థులను క్యాంపస్‌లోకి అనుమతిస్తున్నారనే ఆరోపణల నేపథ్యంలో, అలాగే ఎస్ కె ఎస్ ఎస్ మీద వస్తున్న వరుస కథనాలకు గాను, వారి పాత్రపై కూడా విచారణ జరిపి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని యూనివర్సిటీ మేనేజ్‌మెంట్‌ను కోరుతున్నారు. ఈ నేపథ్యంలో పీహెచ్డీ విద్యార్థులు, పితాని సందీప్ గౌడ్, చల్లా రామకృష్ణ రెడ్డి, జయరాం ప్రిన్సిపాల్ నరసింహను కలిసి సంఘటనలు వివరించి రాతపూర్వకంగా ఫిర్యాదు చేస్తూ, ఈ విషయాన్ని అత్యంత ప్రాధాన్యతతో పరిగణించి తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. యూనివర్సిటీ జారీ చేసిన ఆదేశాలు అమలు కాకపోవడం విద్యాసంస్థ ప్రతిష్టను దెబ్బతీసే అంశమని పేర్కొంటూ, క్రమశిక్షణను కాపాడేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



# ఇందిరమ్మ ఇల్లు రెండో బిల్లు నిలిపివేతపై దళిత కూలీ మహిళకు న్యాయం ఎక్కడ






**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** తిరుమలాయపాలెం మండలంలోని సుబ్లేడు గ్రామానికి చెందిన లంజపల్లి ఉమ (భర్త వెంకన్న (లేటు) కూలీ వృత్తి నిర్వహిస్తున్న మాదిగ దళిత మహిళ తనకు మంజూరైన ఇందిరమ్మ ఇల్లు రెండో బిల్లు ఇవ్వకపోవడంపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేసింది. 2007లో తిరుమలాయపాలెం తహశీల్దారు ద్వారా స్థలం స్వాధీన చేసుకుని ఇందిరమ్మ పట్టా ఇవ్వగా 2025లో ఇందిరమ్మ ఇల్లు మంజూరైంది. 06 జూన్ 2025న పట్టా అందజేసి గ్రామ పంచాయతీ సెక్రటరీ సూచనల మేరకు అదే స్థలంలో ఇంటి నిర్మాణం ప్రారంభించింది. మొదటి విడతగా రూ.1 లక్ష ఆమె బ్యాంకు ఖాతాలో జమ కాగా రెండో బిల్లు మాత్రం ఇప్పటికీ మంజూరు కాలేదు. దీనిపై 06 ఏప్రిల్ 2026న అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)కు ఫిర్యాదు చేయగా 17 ఏప్రిల్ 2026న జిల్లా స్థాయి అధికారులు విచారణకు వచ్చారు. ఈ విచారణలో ఖమ్మం డిపిఓ, డీఎల్పిఓ, తిరుమలాయపాలెం ఎమ్మార్వో కార్యాలయం నుండి ఆర్ఐ, ఎంపీడీవో కార్యాలయం నుండి ఎంపీడీవో, ఎంపీవో, హౌసింగ్ కార్పొరేషన్ ఏఈ గ్రామ పంచాయతీ సెక్రటరీ తదితరులు పాల్గొన్నారు. అయినప్పటికీ సమస్యకు పరిష్కారం చూపకుండా కాలయాపన చేయడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని బాధితురాలు మండిపడుతోంది. ప్రస్తుతం ఎమ్మార్వో 13 గజాల స్థలం ఇతరులదని పేర్కొనడం వివాదాస్పదంగా మారగా 446 సర్వే నంబర్‌కు సంబంధించిన సబ్ డివిజన్ వివరాలు స్పష్టంగా తెలియజేయకుండా ఉద్దేశపూర్వకంగా ఇబ్బందులు పెడుతున్నారని ఆరోపిస్తోంది. తన ఇంటి నిర్మాణంపై ఫిర్యాదు చేసిన దావ సుశీల భర్త శేఖర్‌కు ఆ సర్వే నంబర్‌తో ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేసింది. ఎలాంటి షోకాజ్ నోటీసులు ఇవ్వకుండానే ఇంటి నిర్మాణం నిలిపివేయడం అధికారుల తీరుపై తీవ్ర అనుమానాలు రేకెత్తిస్తున్నదని పేర్కొంది. పాస్ పుస్తకాల ఆధారంగా విచారణ జరిపినా తుది నిర్ణయం తీసుకోకుండా బాధితురాలిని ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఒక దళిత కూలీ మహిళకు నివసించడానికి సొంత ఇల్లు కూడా లేకుండా గ్రామంలో ఇబ్బందులకు గురిచేస్తూ, పూర్తిస్థాయి విచారణలు జరిగినప్పటికీ రెండో బిల్లు విడుదల చేయకపోవడం అమానుషమని ఆవేదన వ్యక్తం చేసింది. వానలోనూ ఎండలోనూ కష్టపడి కూలి పని చేసి ఇంటి నిర్మాణాన్ని పూర్తిచేయడానికి పోరాడుతున్న తనలాంటి మహిళకు న్యాయం చేయకుండా అధికారులు వ్యవహరిస్తున్న తీరు దారుణమని ఆగ్రహం వ్యక్తం చేసింది. తక్షణమే స్పందించి ఇందిరమ్మ ఇల్లు రెండో బిల్లు మంజూరు చేసి న్యాయం చేయాలని బాధితురాలు కోరారు.

# జగద్గిరిగుట్ట కొండపై దర్జాగా కబ్జాలు

## అంతరించిన అనాధ ఆశ్రమం

## రెవెన్యూ అధికారులకు సవాలు విసురుతున్న కబ్జా రాయుళ్లు

## పట్టించుకోని అధికారులు



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 30 (క్రైమ్ మిర్రర్): జగద్గిరి గుట్ట కొండ కబ్జారాయుళ్లకు అడ్డగా మారింది. గత కొన్ని సంవత్సరాల క్రితం అనాధాశ్రమం పేరుతో ఓ వ్యక్తి కొంత స్థలాన్ని కబ్జా చేసుకుని తన గుప్పెట్లో పెట్టుకున్నాడు.అట్టి స్థలం తనదేనని కొన్ని తప్పుడు పత్రాలను చూపించి ప్రజలను నమ్మబలికాడు. క్రమేన స్థలాన్ని ప్లాట్లుగా విభజించి విక్రయించుకొని లబ్ధి పొందాడు. ఇప్పటికీ ఇట్టి స్థలంలో ఇవేచ్ఛగా నిర్మాణాల్లో జరుగుతున్న పట్టించుకున్న పాపాన పోవట్లేదు రెవెన్యూ అధికారులు. స్థానిక నాయకులు, ప్రజలు రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకు వెళ్లినప్పటికీ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం పై పలు అనుమానాలకు తావిస్తోంది. హైడ్రా కమిషనర్ రంగనాథ్ సైతం పలుమార్లు ఈ ప్రాంతంలో పర్యటించి కబ్జాదారుల నుండి స్థలాన్ని కాపాడాలని రెవెన్యూ అధికారులకు సూచించినప్పటికీ ప్రయోజనం లేకుండా పోయింది. కబ్జాదారులు హైడ్రాకు, రెవెన్యూ అధికారులకు సవాల్ విసురుతూ నిర్మాణాలు చేపడుతున్నారు. తాజాగా ఓ నిర్మాణం చేపట్టిన వ్యక్తిని అక్రమ నిర్మాణం పై ప్రశ్నించగా తన దగ్గర అన్ని పత్రాలు ఉన్నాయని, రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లి నిర్మాణం చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఇట్టి నిర్మాణంపై పలువురు ఫిర్యాదు చేసినప్పటికీ రెవెన్యూ అధికారులు పట్టించుకోకపోవడం ఎంతవరకు సమంజసమని స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పట్టపగలే నిర్మాణం చేపడుతున్న అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడం వెనుక మతలబు ఏమిటని స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు. మే 1వ తేదీ నుండివరుసగా మూడు రోజులు సెలవు రావడంతో తమ నిర్మాణం త్వరగా పూర్తయిందని ఉద్దేశంతో కబ్జాదారులు బరితెగించి నిర్మాణాలు చేపడుతున్నట్లు స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు స్పందించి వెంటనే కబ్జాకు గురవుతున్న స్థలాలను కాపాడాలని స్థానికులు కోరుతున్నారు.

# భాషిత జూనియర్ కాలేజి ఎలాంటి ఫైర్ సేఫ్టీ లేకుండా ఐదు అంతస్తుల భవన నిర్మాణం

## కాలేజ్ భవనాన్ని వెంటనే సీజ్ చేయాలి...యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలి

## ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర నాయకులు గొల్ల జాన్

**కూకట్ పల్లి, ఏప్రిల్ 30 (క్రైమ్ మిర్రర్) :** తెలంగాణ ఎన్ ఎస్ యు ఐ తరఫున మెద్చల్--మల్కాజిగిరి జిల్లా అగ్నిమాపక అధికారి (డీఎఫ్ఓ)కు చింతల్‌లో ఉన్న భాషిత జూనియర్ కాలేజ్‌పై అత్యవసరంగా కఠిన చర్యలు తీసుకోవాలని ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర నాయకులు గొల్ల జాన్ గురువారం ఫిర్యాదు నమోదు చేశారు. సదరు కాలేజ్ తప్పనిసరి ఫైర్ ఎన్‌ఓసి లేకుండా ఐదు అంతస్తుల భవనాన్ని అక్రమంగా నిర్వహిస్తూ, ప్రాథమిక అగ్నిసురక్షా నిబంధనలను ఘోరంగా ఉల్లంఘిస్తోంది. ఇది కేవలం నియమాల ఉల్లంఘన మాత్రమే కాకుండా, వందలాది విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న తీవ్రమైన నిర్లక్ష్యం. ఈ విషయంపై ఎన్ ఎస్ యు ఐ నాయకుడు గొల్ల జాన్ ఇప్పటికే ఇంటర్మీడియట్ విద్యా మండలి కార్యదర్శి, జిల్లా కలెక్టర్, ఇతర సంబంధిత శాఖల అధికారులకు పలు ప్రాతినిధ్య పత్రాలు సమర్పించి, తక్షణ జోక్యం చేసుకోవాలని కోరారు. అధికారులు వెంటనే స్పందించకపోతే, ఇది స్పష్టమైన పరిపాలనా వైఫల్యంగా పరిగణించబడుతుంది. ఏదైనా అనర్థం సంభవించిన పక్షంలో, కాలేజ్ యాజమాన్యం తో పాటు నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై కూడా పూర్తి బాధ్యత ఉంటుంది.




**తెలంగాణ ఎన్ ఎస్ యు ఐ డిమాండ్లు**

కాలేజ్ భవనాన్ని వెంటనే సీజ్ చేయాలి, యాజమాన్యంపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలి, సంబంధిత అధికారుల బాధ్యతను నిర్ధారించి చర్యలు తీసుకోవాలి. విద్యార్థుల భద్రత విషయంలో ఎలాంటి రాజీ ఉండదని తెలంగాణ ఎన్ ఎస్ యు ఐ స్పష్టం చేస్తోంది. అవసరమైతే, ఈ అంశంపై మరింత తీవ్ర ఆందోళనలు చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని హెచ్చరిస్తోంది.




# అటవీ అధికారులకు రోడ్డు ప్రమాదం ఒకరికి తీవ్ర గాయాలు

### లెంకలగడ్డ వద్ద బొలెరో ఢీకొని ఇద్దరు అధికారులు గాయపాటు

### తలకు తీవ్ర గాయాలతో ఒకరిని వరంగల్ ఎంజీఎంకు తరలింపు

**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** జయశంకర్ జిల్లా పలిమెల మండలంలోని లెంకలగడ్డ గ్రామం సమీపంలో గురువారం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. భూపాలపల్లి అటవీ శాఖకు చెందిన అధికారులు చంద్రశేఖర్, శ్రీకాంత్ ఇన్స్పెక్షన్ నిమిత్తం ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా, ఎదురుగా అతివేగంగా వచ్చిన బొలెరో వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు అధికారులకు తలపై తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానికులు వెంటనే స్పందించి గాయపడిన వారిని ఆసుపత్రులకు తరలించారు. వారిలో ఒక అధికారి పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స కోసం వరంగల్‌లోని ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. మరో అధికారిని జిల్లా కేంద్రంలోని 100 పడకల ఆసుపత్రిలో చేర్చి చికిత్స అందిస్తున్నారు. ప్రమాదంపై సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. ప్రమాదానికి కారణమైన బొలెరో వాహనంపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.



# భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గా చావా కిరణ్



**క్రైమ్ మిర్రర్ పాలేరు :** నేలకొండపల్లి మండల ముఠాపురం గ్రామానికి చెందిన చావా కిరణ్ కుమార్ నియమితులైన సందర్భంగా భారతీయ జనతా పార్టీ నేలకొండపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో చావా కిరణ్ గారికి ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా చావా కిరణ్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో రాష్ట్ర పార్టీ బాధ్యతలు ఇచ్చిన రాష్ట్ర నాయకత్వానికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు అదేవిధంగా రైతాంగ సమస్యలపై సమశీల పోరాటం చేయాలని ఆయన పార్టీ కార్యకర్తలను కోరారు రైతులు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారం కోసం మండలంలోని మండలంలోని పార్టీ కార్యకర్తలు అందరూ కృషి చేయాలని ఆయన పిలుపునివ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి నేలకొండపల్లి మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు మన్నె కృష్ణారావు పార్టీ సీనియర్ నాయకులు భవనాశ దుర్గారావు బిజెపి మండల ప్రధాన కార్యదర్శి లు మల్లబోయిన గోవిందరావు బాజా రామకృష్ణ కిసాన్ మండల అధ్యక్షులు పుట్టా సత్యనారాయణ బిజెపి సీనియర్ నాయకులు సూర్య పల్లి జ్ఞాన రత్నం గల్లా చక్రపాణి కొండా హర్షవర్ధన్ కట్ట అప్పారావు కందరబొయిన గోపి తుపాకుల సతీష్ తంగిళ్ళ సతీష తదితరులు పాల్గొన్నారు



# జిల్లాలో 10 వేల ఇందిరమ్మ ఇండ్లు గృహప్రవేశానికి సిద్ధం చేయాలి... జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

### వేగంగా ఇళ్ల నిర్మాణ పనులు జరిగేలా చర్యలు చేపట్టాలి

### ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిని అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసి, పూర్తయిన ఇండ్లను గృహ ప్రవేశాలకు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ అన్నారు.గురువారం కలెక్టరేట్ లోని ప్రజ్ఞ మీటింగ్ హాల్ నందు జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీజ తో కలిసి హౌజింగ్ అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ మాట్లాడుతూ ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లాలో 10 వేల ఇండ్లు గృహప్రవేశాలకు లక్ష్యంగా కార్యాచరణ చేసినట్లు తెలిపారు. అధికారులు లబ్ధిదారులకు అన్నివిధాల సహాయ సహకారాలు అందించి, లక్ష్యసాధనకు చర్యలు చేపట్టాలన్నారు.జిల్లాలో 9199 ఇందిరమ్మ ఇండ్లు స్లాబ్ లు వేసినట్లు, 2018 ఫినిషింగ్ పూర్తయినట్లు కలెక్టర్ అన్నారు. జిల్లాలో మొదటి విడతగా 16497 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసినట్లు కలెక్టర్ అన్నారు. 2520 ఇండ్ల నిర్మాణాలు పూర్తయి, గృహ ప్రవేశాలు జరగగా, మిగతా ఇండ్లు వివిధ దశల్లో ఉన్నాయని తెలిపారు.లబ్ధిదారులకు కావాల్సిన అన్ని సహాయ సహకారాలు అందించాలని, క్షేత్ర అధికారులు క్రియాశీలకంగా ఉంటూ, పనుల్లో రోజువారీ ప్రగతి ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అధికారులు నిరంతర సమీక్షలు చేస్తూ, పనుల పురోగతిపై పర్యవేక్షణ చేయాలన్నారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ కార్యక్రమం ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వం తీసుకుందని, 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయాలని స్పష్టం చేశారు.అన్ని మండల, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు స్లాబ్ దశలో ఉన్న ఇళ్లపై ప్రత్యేక దృష్టి పెట్టి వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమీక్ష లో హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, జిల్లాలోని హౌజింగ్ ఇంజనీర్లు, హౌసింగ్ ఏఈ లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసే వారికి పదవులు దక్కుతాయి

### స్టేట్ యూత్ కాంగ్రెస్ సెక్రటరీ, సూర్యాపేట డిస్టిక్ ఇన్చార్జ్ జిట్టా రమ్యకృష్ణ



**కూకట్ పల్లి, ఏప్రిల్ 30 (క్రైమ్ మిర్రర్) :** కాంగ్రెస్ పార్టీలో పదవులు ఆశించకుండా కష్టపడి పనిచేసే వారిని అధిష్టానం గుర్తించి తగిన పదవులు కట్టబెడుతుందని స్టేట్ యూత్ కాంగ్రెస్ సెక్రటరీ, సూర్యాపేట డిస్టిక్ ఇన్చార్జ్ జిట్టా రమ్యకృష్ణ సునీల్ యాదవ్ అన్నారు. గురువారం గాంధీభవన్ లో జరిగిన స్టేట్ యూత్ కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ మీటింగ్ లో స్టేట్ యూత్ కాంగ్రెస్ సెక్రటరీ, సూర్యాపేట డిస్టిక్ ఇన్చార్జ్ జిట్టా రమ్యకృష్ణ సునీల్ యాదవ్, స్టేట్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివశరణ్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్టేట్ యూత్ కాంగ్రెస్ ఇంచార్జ్ లు భవ్య, రోషిని పాల్గొన్నారు. రోషిని, భవన మాట్లాడుతూ రానున్న జిహెచ్ఎంసి ఎలక్షన్లు కార్పొరేషన్ నామినేటెడ్ పోస్టల్ లో యూత్ కాంగ్రెస్ తరఫున అవకాశాలు ఉంటాయని తెలియజేశారు. ఈ ఎగ్జిక్యూటివ్ మీటింగ్లో లో స్టేట్ యూత్ కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు, జిల్లా అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# నారాయణ హై స్కూల్, శంకరపల్లి 100% ఫలితాలు

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** నారాయణ హై స్కూల్, శంకరపల్లి గాుజ ఫలితాల్లో 100% ఉత్తీర్ణత సాధించింది. మొత్తం 90 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరై అందరూ పాస్ అయ్యారు.ఈ సందర్భంగా విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. టాప్ మార్క్ 584 కాగా, 580కు పైగా 3 మంది, 550కు పైగా 21 మంది, 500కు పైగా 53 మంది విద్యార్థులు మార్కులు సాధించారు.పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.



క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
8 శుక్రవారం 1-5-2026

# సైబర్ నేరగాళ్ల మాయాజాలం

**ఆన్లైన్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

**నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్.**



**నల్లగొండ నిఘా ప్రతినిధి(క్రైమ్ మిర్రర్):** నేటి ఆధునిక కాలంలో సాంకేతికత ఎంతలా విస్తరించిందో, అదే స్థాయిలో సైబర్ నేరాలు కూడా పెరిగిపోతున్నాయని, సామాన్య ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని, కేటుగాళ్లు దోచుకునే అవకాశం ఉందని, నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ప్రజలకు సూచించారు. స్మార్ట్‌ఫోన్ చేతిలో ఉన్న ప్రతి ఒక్కరిని లక్ష్యంగా చేసుకుని, సైబర్ నేరగాళ్లు సరికొత్త పద్ధతుల్లో వల విసురుతారని, ముఖ్యంగా విద్యావంతులు కూడా ఈ మోసాల బారిన పడటం చూస్తూనే ఉన్నామని తెలిపారు. కేవలం ఒక చిన్న లింక్ క్లిక్ చేయడం ద్వారా, గుర్తుతెలియని వ్యక్తులకు ఓటీపీ చెప్పడం ద్వారా, జీవితకాల కష్టార్జితాన్ని క్షణాల్లో కోల్పోయే ప్రమాదం ఉందని, అందుకే ప్రతి ఒక్కరూ డిజిటల్ లావాదేవీల పట్ల, కనీస అవగాహన కలిగి ఉండాలని ఆయన సూచించారు. ప్రస్తుతం సమాజంలో పార్ట్ టైమ్ ఉద్యోగాల పేరుతో సాగుతున్న మోసాలు తీవ్రంగా ఉన్నాయని, యూట్యూబ్ వీడియోలకు లైక్ చేయడం రివ్యూలు రాయడం ద్వారా, వేల రూపాయలు సంపాదించవచ్చని నమ్మించి, మొదట కొంత నగదు చెల్లించి ఆ తర్వాత 'టాస్క్'ల పేరుతో, లక్షలాది రూపాయలు వసూలు చేస్తున్న సంఘటనలను ఎస్పీ పవార్ గుర్తు చేశారు. సోషల్ మీడియాలో పరిచయమైన వ్యక్తులు ఖరీదైన గిఫ్టులు పంపారని, అవి కస్టమ్స్ క్లియరెన్స్‌లో ఆగిపోయాయని నమ్మించి డబ్బులు గుంజే 'ఫెడెక్స్'.. 'కొరియర్' స్కామ్‌ల పట్ల కూడా జాగ్రత్తగా ఉండాలన్నారు. సైబర్ నేరగాళ్లు ఒక్కోసారి పోలీస్ అధికారులమని, సీబీఐ, ఈడీ అధికారులమని ఫోన్ చేసి, మీ పేరు మీద అక్రమ పార్శిల్ వచ్చిందని, మీ ఆధార్ కార్డు అసాంఘిక కార్యకలాపాలకు వాడబడిందని, భయభ్రాంతులకు గురిచేసి డిజిటల్ అరెస్ట్ పేరుతో దోపిడీకి పాల్పడుతున్నారని, అటువంటి ఫోన్ కాల్స్ వస్తే భయపడకుండా, వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని కోరారు. తక్కువ వడ్డీకి రుణాలు ఇస్తామంటూ వచ్చే లోన్ యాప్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని, అవి మీ వ్యక్తిగత సమాచారాన్ని సేకరించి బ్లాక్ మెయిలింగ్‌కు పాల్పడతాయని హెచ్చరించారు. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్‌లో మీకు తెలిసిన వారి పేరుతో నకిలీ ప్రొఫైల్స్ సృష్టించి అత్యవసరంగా డబ్బు కావాలని అడిగితే, వెంటనే పంపకుండా సదరు వ్యక్తికి ఫోన్ చేసి నిర్ధారించుకోవాలని ఎస్పీ సూచించారు. ఏదైనా సైబర్ మోసానికి గురైనట్లు గుర్తిస్తే ఏమాత్రం ఆలస్యం చేయకుండా 'గోల్డెన్ అవర్'లో, అంటే మొదటి రెండు గంటలలోపు 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు కాల్ చేయాలని, లేదా www.cybercrime.gov.in వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలని, అప్పుడే మీ డబ్బును ఫ్రీజ్ చేసి తిరిగి పొందే అవకాశం ఉంటుందని శరత్ చంద్ర పవార్ స్పష్టం చేశారు. బ్యాంక్ అధికారులు ఎప్పుడూ ఫోన్లో ఓటీపీలు, పిన్ నంబర్లు అడగరని, లాటరీ తగిలిందంటూ వచ్చే సందేశాలను నమ్మవద్దని, అపరిచిత వ్యక్తులకు మీ బ్యాంక్ వివరాలు తెలపకూడదని, జిల్లా ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు. సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండటమే ఈ నేరాల నుండి రక్షణ పొందే మార్గమని, జిల్లా పోలీస్ యంత్రాంగం నిరంతరం సైబర్ నేరగాళ్ల ఆటకట్టించేందుకు కృషి చేస్తోందని ఎస్పీ ఈ సందర్భంగా పేర్కొన్నారు.



## పలుగుల గ్రామంలో శ్రీకాంత్ -- లాస్యల రిసెప్షన్ వేడుక

**హాజరైన బీఆర్ఎస్ నాయకులు -- నూతన వధూవరులకు ఆశీర్వాదాలు**

**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** మహాదేవపూర్ మండలం పలుగుల గ్రామంలో శ్రీకాంత్ --లాస్యల వివాహ రిసెప్షన్ వేడుక ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకురాలు కేదారి గీత మాట్లాడుతూ, శ్రీకాంత్ - లాస్య దంపతులు సుఖశాంతులతో, ఐశ్వర్యంతో నిండిన దాంపత్య జీవితం గడపాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమం ఆనందోత్సాహాల మధ్య సాగింది. ఈ వేడుకలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. చివరగా వధూవరులు అతిథులకు కృతజ్ఞతలు తెలిపారు.

## గ్యాస్ కోసం గోడు... బుకింగ్ నుంచే బారులు!



మిర్యాలగూడ, క్రైమ్ మిర్రర్: పట్టణంలో గ్యాస్ సరఫరా సమస్యలు ఇంకా తగ్గుముఖం పట్టడం లేదు. ముఖ్యంగా సింగిల్ సిలిండర్‌పై ఆధారపడే కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. సిలిండర్ బుకింగ్ చేసిన వారం రోజుల్లో సరఫరా చేస్తామని ఏజెన్సీలు చెబుతున్నప్పటికీ, వాస్తవంగా 15 రోజులు దాటినా సిలిండర్లు అందడం లేదని వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గ్యాస్ అయిపోయిన తర్వాత ప్రత్యామ్నాయం లేక రోజువారీ వంట అవసరాలు కూడా కష్టంగా మారుతున్నాయని మహిళలు చెబుతున్నారు. "బుకింగ్ చేసినా సకాలంలో రాదు... చివరకు బ్లాక్‌లో కొనాల్సిందే" అంటూ కొందరు వాపోతున్నారు. అత్యవసర పరిస్థితుల్లో రూ.2500 వరకు చెల్లించి సిలిండర్ తెచ్చుకోవాల్సి వస్తోందని ఆరోపిస్తున్నారు.పట్టణంలోని ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ వద్ద సిలిండర్ల కోసం ప్రజలు బారులు తీరడం సమస్య తీవ్రతను స్పష్టంగా చూపిస్తోంది. బుకింగ్ వ్యవస్థలో కూడా అంతరాయం కలుగుతుందని, కొంతమందికి బుకింగ్ కావడంలేదని వినియోగదారులు చెబుతున్నారు.ఏజెన్సీలు ఇస్తున్న హామీలు క్షేత్రస్థాయిలో అమలు కావడం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి సరఫరా వ్యవస్థను సక్రమంగా నిర్వహించి, బుక్ చేసిన సిలిండర్లు సకాలంలో ఇంటికే చేరేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## శ్రామిక వర్గానికి ఎప్పుడూ అండగా ఉన్నాం

**కార్మికుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తున్నాం**

**మేడు శుభాకాంక్షలు తెలిపిన సిఎం రేవంత్**

హైదరాబాద్,ఏప్రిల్: మే డే సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి కార్మిక వర్గానికి ప్రత్యేకంగా అంతర్జాతీయ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా ప్రభుత్వ పాలనలో కార్మిక వర్గ స్ఫూర్తితో ముందుకు వెళుతున్నట్టు పేర్కొన్నారు. తమ ప్రభుత్వ పాలనలో కార్మికులకు సముచిత గౌరవం లభిస్తుందని స్పష్టం చేశారు. శ్రామికులే తమ ప్రభుత్వ అభివృద్ధిలో అసలైన భాగస్వామ్యులని... రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే నూతన పారిశ్రామిక విధానం శ్రామికుల అభ్యున్నతికి దోహదపడుతుందని చెప్పారు. కార్మికుల శ్రేయస్సు, సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తుందన్నారు. మే డే స్ఫూర్తితో రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే అసంఘటిత రంగంలో పని చేస్తున్న గిగ్ వర్కర్ల కోసం రూ. 5 లక్షల ప్రమాద బీమా అమలు చేశామన్నారు. తెలంగాణ గిగ్, ఎ÷-లాట్ ఫాం వర్కర్స్ సంక్షేమ బిల్లు తీసుకువచ్చినట్టు తెలిపారు. కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల ద్వారా లక్షలాది మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి లభిస్తున్నదని సీఎం పేర్కొన్నారు. ఏళ్ల తరబడి ప్రభుత్వ శాఖల్లో పెండింగ్ లో ఉన్న కారుణ్య నియామకాలను భర్తీ చేయడం జరిగిందన్నారు. రాష్ట్రాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తూ దేశానికే తలమానికంగా ఉన్న సింగరేణి కార్మికులకు, దసరా, దీపావళి పండుగలకు ముందే బోనస్ చెల్లించడం జరిగిందన్నారు. సింగరేణి చరిత్రలో తొలిసారిగా కాంట్రాక్ట్ కార్మికులకు రూ. 5 వేలు చొప్పున బోనస్ ఇచ్చినట్టు గుర్తు చేశారు. దాంతోపాటు, పలు బ్యాంకుల సహకారంతో కార్మికులకు కోటి రూపాయల బీమా సౌకర్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం కల్పించినట్టు వివరించారు.

# రంగారెడ్డి జిల్లా: మహేశ్వరం నియోజకవర్గం

**తుక్కుగూడలో అక్రమ సెల్ టవర్ నిర్మాణం....!**

**భయభ్రాంతులకు గురవుతున్న స్థానిక ప్రజలు**

**జనావాసాల మధ్య సెల్ టవర్ --- ప్రజల ప్రాణాలతో చెలగాటం**





అధికారులకు ఫిర్యాదు చేసిన స్థానిక ప్రజలు ,వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్

ఎలాంటి అనుమతులు లేకుండా శంషాబాద్ జోన్ తుక్కుగూడలో సాయి తేజస్ చల్లాస్ ఎలర్ట్ పక్కనే ఓ చిన్న గృహం పెద్ద సెల్ టవర్ వేయడానికి ప్రయత్నిస్తున్నారన్న సమాచారంతో స్థానిక ప్రజలు అప్రమత్తమయ్యారు.వెంటనే పహాడి షరీఫ్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు,అలాగే శంషాబాద్ జోనల్ కమిషనర్,చంద్రకళ కు స్థానికులు ఫిర్యాదు చేశారు, అధికారులు వెంటనే స్పందించి సెల్ టవర్ ను జనావాసాల మధ్య నుండి నిర్మానుష్య ప్రదేశానికి తరలించాలని కోరారు.సెల్ టవర్ వేసే చుట్టూ ప్రాంతంలో సుమారు వెయ్యి మందికి పైగా కుటుంబాలు ఉన్నాయని అన్నారు.చిన్న పిల్లలు, వృద్ధులకు సెల్ టవర్ ను డి వచ్చే రేడియేషన్ వల్ల అనారోగ్యానికి గురవుతారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.సెల్ టవర్ నిర్మించే ఇంటికి టవర్ వేయకముందే ప్రస్తుతం గోడలు పగుళ్లు వచ్చాయి సుమారు వెయ్యి కిలోలు బరువున్న సెల్ టవర్ నిర్మిస్తే ప్రమాద వశాత్తూ గాలి వానలకు కూలి పోతే ప్రాణ నష్టం జరిగే ప్రమాదం ఉంది కాబట్టి దధికారులు తక్షణమే జనావాసాల మధ్య నిర్మాణం చేస్తున్న సెల్ టవర్ ను ఇక్కడ వేయడానికి అనుమతులు ఇవ్వకూడదని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# గంజాయి కేసులో నలుగురు అరెస్ట్

**కిలోన్నర గంజాయి, ఒక బైక్, నాలుగు సెల్ ఫోన్లు స్వాధీనం**

**గంజాయి విక్రయాలు చేస్తే కఠిన చర్యలు తప్పవు**

**డ్రగ్స్ నిర్మూలనలో ప్రజల సహకారం అవసరం... సిఐ**

**మీడియాకు వివరాలు వెల్లడించిన సీఐ చరమంద రాజు**



**క్రైమ్ మిర్రర్, హుజూర్ నగర్ :** సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ పట్టణంలో గంజాయి తరలిస్తున్న నలుగురిని పక్కా సమాచారంతో పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుండి సుమారు కిలోన్నర గంజాయితో పాటు ఒక బైక్, నాలుగు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. నిందితులను మీడియా ముందు ప్రవేశపెట్టి అనంతరం రిమాండ్‌కు తరలించారు. ఈ కేసులో ఏ1 షేక్ సుభానీ, ఏ 2 యశ్వంత్, ఏ3 నాగమణికంఠ, ఏ 4 అబ్దుల్ అజీజ్ లు నిందితులుగా ఉన్నారు.ఈ చర్యల ద్వారా పట్టణంలో మాదకద్రవ్యాలపై కఠినంగా వ్యవహరిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ప్రజలు మాదకద్రవ్యాలపై అప్రమత్తంగా ఉండాలని, ఎవరైనా అనుమానాస్పద కార్యకలాపాలు గమనిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలని సూచించారు. డ్రగ్స్ నిర్మూలనలో ప్రజల సహకారం అవసరమని పోలీసులు పేర్కొన్నారు.

**నిందితులు ఎక్కడ.. ఎలా పట్టుబట్టారంటే..?**

మాదక ద్రవ్యాల నిర్మూలనలో భాగంగా హుజూర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం తెల్లవారుజామున పోలీసులు తమకు అందిన విశ్వసనీయ సమాచారంతో ఉదయం 9.30 గంటల సమయములో ఎస్ఐ బండి మోహన్ కు వచ్చిన నమ్మదగిన సమాచారం ప్రకారముగా, యస్.ఐ పై అధికారులకు అట్టి సమాచారం తెలిపి, సిబ్బందితో పాటుగా హుజూర్ నగర్ శివారులోగల పెర్ల్ ఇన్ఫినిటీ స్కూల్ వెనుక గల ఖాళీ ఇండ్ల ప్లాట్లలో మాటు వేసి ఉదయం అందజ 11.15 గంటల సమయములో పైన తెలుపబడిన నలుగురు నిందితులను అదుపులోనికి తీసుకుని విచారించి వారి వద్ద నుండి ఒక్కొక్క దానిలో 375 గ్రాముల గంజాయి గల వాటిని మొత్తం కలిపి 1.5 కిలోల గంజాయి విలువ సుమారు రు. 75,000/- లు గలదానిని, 4 మొబైలు ఫోన్లను ఒక మోటార్ సైకిల్ ను పంచుల సమక్షములో స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్ కు తీసుకుని వచ్చి కేసు నమోదు చేశారు. సీఐ చరమంద రాజు పరిశోధన పూర్తి గావించి నిందితులను న్యాయస్థానం నందు హాజరు పరచుటకు ఎస్కార్ట్ ద్వారా పంపించారని, నిందితుడు ఏ-1 ఆంధ్ర ప్రదేశ్ ఎస్టేట్ లోని ఏజెన్సీ ప్రాంతమైన సీలేరు నుండి రు.8000/- లకు సాయి అనే వ్యక్తి నుండి కొని తెచ్చి అట్టి గంజాయిని ఏ-2 నుండి ఏ-4 లకు అమ్ముటకు తన స్నేహితుడైన ఏ-2 ద్వారా హుజూర్ నగర్ కు తెచ్చినట్లు గా పరిశోదనలో తేలిందని పోలీసులు తెలిపారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.